THE ANDHRA PATRIKA - MADRAS.

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు

శ్రీ భగవద్గీత—కా. నాగేశ్వరరావుగారు 4—0—0
ఆంధ్ర వాఙ్మయ చరిత్ర—కా. నాగేశ్వరరావుగారు 2—0—0
తెలుగు మెరుగులు—కె. ప్రభాకరశాస్త్రిగారు 2—0—0
భగవద్గీత (సంస్కృతము)—కె. రామారావుగారి వ్యాఖ్యానముతో 1-వ సంపుటమునూత్రమే ఉన్నది. సంపుటము 1-కి 1—8—0
అలియరామ భూపాలుడు—టి. శివశంకరంగారు 1—0—0
(భీష్ముడు నాటకము)—పొ. పిచ్చిరెడ్డిగారు (Old copy) 1—0—0

ఆంధ్రపత్రిక

3లం 288

కృష్ణీవల విజయము 0—8—0
నిరుద్ధ భారతము—మం. వెంకటశర్మగారు 0—8—0
హాలికోద్ధారము—(ప్ర) శేషాద్రి శర్మగారు 0—4—0
మానవ స్వత్వములు—థామస్ పెయిన్ 0—4—0
మహాభారతము (ఉద్యోగపర్వం) 1—0—0
ప్యాకింగు. పోస్టేజి ప్రత్యేకము.
(రైల్వే పార్శలుగా పంపవలసినచో దగ్గర రైల్వేస్టేషను తెలుపవలయును.)
మా నేజరు, ఆంధ్ర గ్రంథమాల.
7, తంబుచెట్టి వీధి — జి. టి. మదరాసు.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 320 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 25-2-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

"త్రైయోరాజ్య స్థాపనలో మొదటిఘట్టం కార్మికుల భీమా"

అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ సందేశం

కాన్పూరులో ఉద్యోగుల 'ప్రభుత్వ భీమా' కార్యక్రమానికి ప్రధానమంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం

కాన్పూరు, ఫిబ్రవరి 24: కార్మికులకు ప్రభుత్వ భీమా విధానమును ఇండియా గవర్నమెంటు ప్రథమఘట్టంగా కాన్పూరులో మొట్టమొదట అమలు జరుపుచున్నది. నేడు యీ భీమా విధాన ఉపక్రమణ భారతప్రధాని పండిత జవహరిలాలు నెహ్రూగారిచే జరుగును.

ఈ సందర్భమున భారత ప్రభుత్వాధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాదుగారు యీ క్రిందిరీతిగా తమ శుభసందేశములను పంపించారు: ఈ భీమా విధానంవల్ల కార్మికులస్థితి బాగుపడగలదు. అంతేగాక వారు మనస్సు స్థిరంగా శ్రద్ధగా తమపనులుచేస్తారు. ఆయా వర్గాలవారు యీ భీమా విధానాన్ని చక్కగా అమలుపరచడానికితోడ్పడితే దేశంలో ప్రజాక్షేమోరాజ్యం ప్రతిష్ఠింపబడగలదు.

జనీవా నగరంలో ఉన్నటువంటి అంతర్జాతీయ కార్మికసంస్థ డైరెక్టరు జనరలు డేవిడ్ డాడ్జుగారు యీ విధంగా సందేశం పంపించారు: ఇది జయప్రదం కాగలదని ఆశిస్తున్నాను. ఈ విధానమును తయారుచేయడంలో అంతర్జాతీయ కార్మికసంస్థతో డ్పడింది. అంతర్జాతీయ కార్మిక సంస్థనుండి రఘువాధరావు, మరిన్ ప్రాట్ గార్లు కూడా అభినందన సందేశాలు జనీవా నుంచి పంపించారు.

పరిశ్రమాగారముల భూమందుల అ. భా. సంస్థకు ప్రెసిడెంటయిన శాంతిప్రసాదు జైనుగారు యీ భీమావిధానము కాన్పూరులోను, ఢిల్లీలోను ముందుగా అమలుజరుపబడి అటు పిమ్మట దేశమంతటను వర్తింపజేయబడగలదు. దాని ఫలితప్రయోజనాలు చూచుకుంటూ ముందంజ వేయగలమని సందేశము పంపెను.

అఖిల భారత పారిశ్రామిక సంఘం (బొంబాయి) ఈ భీమా విధానం జయప్రదంగా ప్రస్తుతం ఢిల్లీలోను కాన్పూరులోను అమలు జరుపబడుచున్నదు కనుక త్వరితంగా దీనిని ప్రస్తుతమున్న పరిస్థితి ఎట్లా సహించగలుతున్నారా అని నా కప్పుడు ఆశ్చర్యం వేసింది. పట్టణాల్లో సంగతి చదే. పల్లెటూరుల సంగతి గూడా ఇల్లాగేవుంది. రైతులు నివసించే చోట్లు గూడా ఇట్లాగే దుర్భరంగా వున్నాయి. "

దేశాభ్యుదయ సాధనకు అంతా కలిసి పని చేయాలి- నెహ్రూ ఉద్బోధ

కాన్పూర్, ఫిబ్రవరి 24: "భారత దేశంలో రెండంటే రెండే సమస్యలు వున్నాయి. ఒకటి, దేశంలో ఆకలి జబాభాకు భోజన వదుపాయాలకు లోపం రాకుండా చూడటం. రెండు, దారిద్ర్యాన్ని నిర్మూలించడం, మరి ఇది సాధ్యం కావాలంటే దేశంలో ప్రజలంతా కలిసి పనిచేయాలి. అందువల్ల కాంగ్రెస్ అధ్యక్షుడుగానూ, దేశ ప్రధానిగానుగూడా అందరిని నేను అంటే వచ్చినవారిని, వచ్చినవారిని అందరినిగూడా దేశం అభ్యుదయం కోసం కలిసి పనిచేయడానికి ముందుకు రావలసిందని కోరుతున్నాను."

ఈ రోజున కాన్పూర్‌లో అర్మాపూర్ నగర్‌లో ప్రకేంద్ర స్వరూప్ పార్కులో ఉద్యోగుల భీమా పథకాన్ని ప్రారంభిస్తూ భారత ప్రధాని ఈ మాటలు చెప్పారు. పెలరోజులక్రిందట కాన్పూర్‌కు ఎన్నికలప్రచారం సందర్భంలో వచ్చిన సంగతిని, అప్పుడు చేసిన కొన్ని వాగ్దానాలనుగతిని గుర్చిన ప్రసక్తిని తెచ్చి, అట్టి వాగ్దానాలకు రూపకల్పన చేయడం నిమిత్తంగా తయారుచేసిన ప్రతిపథకాన్ని అమలు జరపడంలో అందరిసహాయం అవసరమని ఆయనఅన్నారు. "దేశం అభివృద్ధికి, జాతుయ్యుద్ధరణకు ఎన్నో పథకాలను తయారు చేయించాను. వాటి నన్నిటిని అమలుజరపాలన్న కుతూహలికి గూడా అయివున్నాను. అయితేకొన్ని కష్టాలు దాపురించి, ఆ శాకలలన్నీ అట్లాగే వుండిపోయినాయి. ఇప్పుడు ఈ భీమాస్కీము వున్నదే దీనిని పార్లమెంటు 1948లోనే అంగీకరించివుంది. అయితే దానిని అమలులో పెట్టడానికి 3½ సంవత్సరాల అనంతరం ఇప్పుడుగాని సాధ్యం కాలేదు.

"ఇటువంటిపథకాలను అమలు జరపాలంటే డబ్బు అవసరం. అయితే డబ్బులేదని, దేశాభ్యున్నతికి దోహదం ఇచ్చే ఇట్టిపథకాలను అమలు జరపకుండా వూరుకోవడం అన్నది గూడా వుండదు. కాని డబ్బుగూడా బాగా వుంటే ఇట్టి పథకాలు తేలిగ్గా అమలు జరిగి సత్ఫలితాలను త్వరలో చూపించ గల్గుతాయి. అయితే డబ్బు లేదని ఒక పథకాన్ని బుట్ట దాఖలు చేయడమ్ ఎన్నడూ నాపని కాదు. ఎందుచేతనంటే, డబ్బు అన్నది కృషికి ఫలితంగా లభించే అర్థం

"ఇప్పటికి 10 సంవత్సరాల క్రిందట నేను ఒకసారి కాన్పూర్ వచ్చాను. ఆ సందర్భంలో కార్మికులు నివసించే ప్రాంతాలన్నీ పరిశీలించాను గూడా. అప్పుడు అవి చాలా దుర్భరంగా వున్నాయి. కాన్పూరు ప్రజలు ఇట్టి పరిస్థితి ఎట్లా సహించగల్గుతున్నారా అని నా కప్పుడు ఆశ్చర్యం వేసింది. పట్టణాల్లో సంగతి చదే. పల్లెటూరుల సంగతి గూడా ఇల్లాగేవుంది. రైతులు నివసించే చోట్లు గూడా ఇట్లాగే దుర్భరంగా వున్నాయి. "

ఈవారాంతంలో బ్రిటన్‌తో ఈజిప్టు రాయబారాలు తిరిగి ప్రారంభం

ప్రపంచ బ్యాంకు ఋణాలు

ప్రాంతాలవారీగా ప్రత్యేకించ వీలులేదని యూజిన్‌బ్లాక్ స్పష్టీకరణ

కొలంబో, ఫిబ్రవరి 24: యూరప్ దేశాలకు ఇంత, ఆసియాదేశాలకు ఇంతని ప్రాంతాలవారీగా ప్రపంచ బ్యాంకు ఋణాలను ప్రత్యేకించే అవకాశం లేదని బ్యాంకు అధ్యక్షుడు యూజిన్‌బ్లాకు చేడిక్కడ శ్రీలంక చారు

కొన్ని యూరప్ దేశాలకు భారీ ఎత్తున ఋణాలు లభించిన విషయమై ప్రశ్నించగా ఆయన ఈవిధంగా జవాబిచ్చారు:

"యుద్ధంవల్ల ధ్వంసమయిన ప్రాంతాలను తక్షణం తిరిగి నిర్మించుకునే నిమిత్తం ఫ్రాన్స్ భారీ ఋణాన్ని కోరింది. అది ఇవ్వబడ్డది. అట్లాగే హాలెండు, డెన్మార్క్, లక్సెంబుర్గులు కూడా కోరగా, వాటికి ఇవ్వబడినవి. అప్పులు ఇవ్వటమన్నది ఆదేశాల అవసరాలు మాదనూ, తిరిగి చెల్లించటానికి వాటికిగల శక్తిమీదనూ ఆధారపడి ఉంటుంది."

వాషింగటను, ఫిబ్రవరి 22: ఉత్తర పసిఫిక్ ప్రాంతంలో అమెరికను యుద్ధ విమానాలకు ఒక రహస్య విమానాశ్రయం నిర్మింపబడుతున్నదని ఇదివరకు సూచింపబడెను. ఈ విషయమై నిన్న అమెరికను సెనేటుసభలో ధృవపరచబడింది.

ప్రధానమంత్రి అలీమెహర్ ప్రకటన

కైరో, ఫిబ్రవరి 23: వచ్చేవారాంతంలో కైరోలో బ్రిటన్‌తో రాయబారాలు పునః ప్రారంభమౌతవని ఈజిప్టు ప్రధానమంత్రి అలీ మెహర్ పాషా ఈరోజున పత్రికా విలేఖరులతో చెప్పారు.

"బ్రిటన్, ఈజిప్టుల మధ్య మధ్యవర్తిత్వం నెరపడానికి సంసిద్ధంగా ఉన్నట్లు పాకిస్తాన్, సౌదీ అరేబియా ఇరాక్ ప్రభృతి దేశాలు సూచించినవి. ఆదేశాల సద్భావానికి కృతజ్ఞత తెలియపరుస్తున్నాను. అయితే వాటి తోడ్పాటుతో నిమిత్తం లేకుండా బ్రిటనుతో రాయబారాలు సాగించదలుస్తున్నాం" మని కూడా ఆయన చెప్పారు.

ఇజ్రేలుతో వివాదాలు తొలగించుకొనడానికి అరబ్ రాజ్యాలు చేస్తున్న ప్రయత్నాలపై ఆయన ఇలా వ్యాఖ్యానించారు:—"ఇది కేవలం ఈజిప్టుకు మాత్రమే సంబంధించిన వ్యవహారం కాదు. అరబ్ రాజ్యాలన్నీ సమష్టిగా వ్యవహరించవలసి ఉన్నది."

మార్చిసెల మూడవవారం అరబ్ లీగు రాజకీయ మండలి కైరోలో సమావేశం కానున్నది. ఆ సమావేశంలో ఇజ్రేలుతో సమాధానపడే విషయంపై ప్రధానంగా చర్చ జరుగుతుందనీ వాషింగ్టను వార్తాపత్రిక ఒకటినూచించినది.

రష్యాతో వాణిజ్య ఒడంబడిక

రష్యా, ఈజిప్టుల మధ్య వాణిజ్య ఒడంబడికపై సోడిక్కడ సంతకాలు జరిగినవి. ఈ ఒడంబడిక రీత్యా ఈజిప్టు రష్యన్ పత్తికి మారుగా రష్యా ఈజిప్టుకు గోధుమలు సరఫరా చేస్తుంది.

మార్చిసెల మొదటి వారంలో రష్యన్ నౌకలు ఈజిప్టుకు మొదటివాయిదా గోధుమలు సరఫరా చేసి, తిరిగి వెళ్ళేటప్పుడు ఇక్కడి నుండి పత్తి తీసుకుని వెళ్లుతవి. సహిస్ పాషా నాయకత్వంక్రింద ఉన్న వాఫ్ద్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించిన రాయబారాల ఫలితంగానే ఈ ఒడంబడిక జరుపుకొనడమైనది. దీని ననుసరించి రష్యా ఈజిప్టుకు 2,00,000 టన్నుల గోధుమలు సరఫరాచేస్తుంది. ఈజిప్టు రష్యాకు దాదాపు 21,217 టన్నుల పత్తి సరఫరా చేస్తుంది.

నిన్న సయీద్, సూయజ్ రేవులలో దాదాపు 37 నౌకలు చిక్కుపడినవి. అయిదు నౌకలు క్రిందటి గురువారంనాడు తుఫానులో ఒడ్డెక్కినకారణంచేత ఆ రేవులలో పని స్తంభించినది. ఒడ్డెక్కినవాటిలో భారతీయ వాణిజ్య నౌక "ఇండియన్ పయనీర్" ఒకటి.

తమ ఉత్తమ వేషాలతో తారల ఉత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: ఇప్పుడిక్కడ జరుగుతున్న అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాల సందర్భంలో ప్రఖ్యాతి భారతీయ నటీనటులు తమ ఉత్తమ పాత్రల వేషాలతో ఊరేగింపు జరిపారు. నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ ఉత్సవాన్ని ప్రధాని నెహ్రూతో సహా 80 వేల మందికిపై చిల్లర జనం ఉత్సాహంతో చూసి ఆనందించారు.

రాజ్ కపూర్, నర్గీస్, సురయా, నసీం, మోతీలాల్, నిగార్ సుల్తానా, నీనా, దుర్గాఖోటే, మీర్జామునవర్, నబీచిశ్వాస్, అనిల్ బిశ్వాస్, సూర్యకుమారి, రంజన్, వైజయంతిమాల మొదలైన నటకులు తాము నటించిన పాత్రలలో కల్లా అత్యుత్తమమని తాము అనుకుంటున్న వేషాలు వేసుకొని అలంకరించిన కార్లలో స్టేడియంలోపల ఊరేగారు. జనం అత్యుత్సాహంతో కేకలు పెడుతూ వాళ్లమీద డబ్బులను కురిపించారు. ఊరేగింపు అయిన తరవాతి అక్కడ డ్యూటీ చేసిన పోలీసులు వాటిని ఏరుకున్నారు.

అంతర్జాతీయ ప్రదర్శనాల సందర్భంలో ఇక్కడికి వచ్చిన అయిదు గురు అమెరికన్ నటీనటులు కూడా ఇందులో పాల్గొన్నారు.

రాష్ట్రాల్లోమంత్రివర్గాలనిర్మాణంపై ఢిల్లీలో ప్రధానమైనచర్చలు

పండిట్ నెహ్రూతో హైద్రాబాద్, తిరువాన్కూర్ నాయకుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: తిరువాన్కూర్-కొచిన్, పెప్సూలలో కాంగ్రెసుకు ఖచ్చితమయిన మెజారిటి రానప్పటికీ అక్కడ కాంగ్రెసు ప్రభుత్వాలను ఏర్పరచవచ్చునని చెప్పటానికి సూచనలు కనిపిస్తున్నవి. ఈ రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ నాయకులు ప్రస్తుతం ఇక్కడ కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో సంప్రదింపులు సాగిస్తున్నారు. హైదరాబాదులో మటుకు కాంగ్రెసుకు ఖచ్చితమయిన మెజారిటీ వచ్చింది.

కేరళ ఎసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కొత్తనాయకుడు ఎ. జె. జాన్, మూథన్ నాయర్, మార్కోస్, వేలాయుధన్ నాయర్ గార్లు నేడు ప్రధాని నెహ్రూ, సంస్థాన శాఖ మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ కాంగ్రెస్ కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రిగార్లతో సంప్రదింపులుజరిపారు. జాన్ గారు రేపు కేరళకు వెళ్ళిపోవచ్చునని, మిగిలిన ముగ్గురూ మరొక ఉండి సంప్రదింపులు సాగిస్తూ ఉండవచ్చునని తెలుస్తున్నది.

హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులు నేడు గోపాలస్వామి అయ్యంగారిని కలుసుకున్నారు. అయితే అధిష్ఠాన వర్గంతోవారు జరుపుతున్న సంప్రదింపులు ఇంకా పూర్తి కాలేదు.

పెప్సూ కాంగ్రెసు నాయకులు పండిత నెహ్రూనూ, లాల్ బహదూర్ శాస్త్రిని నిన్న కలుసుకున్నారు. పెప్సూ కాంగ్రెసు అధ్యక్షుడు హరబన్స్‌లాల్ నేడు లాల్ బహదూర్ శాస్త్రిని తిరిగి కలుసుకోవచ్చును.

కాసన సభకు ఎన్నికయిన 9 మంది స్వతంత్రులలో 8 మంది కాంగ్రెసు ప్రమాణపత్రం మీద సంతకంచేసినందువల్ల. 60 మంది సభ్యులు ఉండే ఆ శాసన సభలో కాంగ్రెసుబలం 33 అయిందనీ, అందువల్ల తాము ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటు చేయగలమనీ హరబన్స్‌లాల్ అన్నారు. ప్రస్తుత సంప్రదింపులు పార్టీనాయకుని ఎన్నిక విషయమై జరుగుతున్నవి.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ కొత్తప్రభుత్వం

నాగపూర్, ఫిబ్రవరి 23: ముఖ్యమంత్రి పండిత రవిశంకరశుక్లా నేడు కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన కొత్త ప్రభుత్వానికి కూడా నాయకత్వం వహించారు. 9 మంత్రులతోనూ, 6 గురు ఉపమంత్రులతోనూ ఈయన ఏర్పాటుచేసిన ఈ ప్రభుత్వం నేటి ఉదయం గవర్నరు పట్టాభి సీతారామయ్యగారి సమక్షంలో పదవీ స్వీకార ప్రమాణం తీసుకున్నది.

తొమ్మిది మంది మంత్రులు ఈ కింది శాఖలను తీసుకున్నారు:

రవిశంకర శుక్లా ముఖ్యమంత్రి, పోలీసుశాఖ, ఉద్యోగ నియమకాలు; డి. కె. మెహతా-పరిశ్రమలు, వాణిజ్యం, న్యాయశాఖ, అభివృద్ధిశాఖ, అటవీశాఖ, బిజిలాల్ బియానీ - ఆర్థికశాఖ బి. ఎ. మండ్‌లాయ్-రెవన్యూ సప్లయి శాఖ, ఎస్. ఎల్. తివారీ - వ్యవసాయం, గ్రామాభివృద్ధి సహకార శాఖలు, ఎం. ఎస్. కన్నంవార్ - ఆరోగ్యం, జైళ్లు, రాజా నరేశ్ చంద్ర సింగ్ - పబ్లిక్ వర్క్స్, విద్యుచ్ఛక్తి ఆటవికజాతుల ఉద్ధరణ; దీన్‌దయాల్ గుప్తా - ఆహారం, కార్మికశాఖలు.

వి. ఎల్. ధగత్, రాజాబహదూర్ వీరేంద్రసింగ్, అబుల్ ఖాదర్ మనూరి పురఖ్ సిద్దికీ, శ్రీమతి ప్రభావతీ జాకర్లార్, గణేశ్ రాం అనంత్, వి. ఆర్. గార్లు డిప్యూటీ మంత్రులుగా నియమించబడ్డారు.

మధ్యభారతలో సన్నాహాలు

గ్వాలియర్, ఫిబ్రవరి 23: మధ్యభారత్ రాజప్రముఖ్ సింధియా మహారాజు నేడు మధ్యభారత్ ఎసెంబ్లీ ఉపనాయకుడు మిశ్రీలాల్ గంగలాల్ గారిని ఆహ్వానించి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరారు.

ముఖ్యమంత్రి తాఖత్ సుల్ తాన్ ఎన్నికల్లో ఓడిపోయినారు. ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ తిరిగి ఆయన్నే నాయకుడుగా ఎన్నుకుంటూ, మళ్ళీ ఉపఎన్నికలో పోటీచేయవలసిందనీ అంతవరకూ ఉపనాయకుడు గంగలాల్ గారు తాత్కాలిక ముఖ్యమంత్రిగా వ్యవహరించాలనీ తీర్మానించింది. తాఖత్ సుల్ నిన్న రాజప్రముఖుని కలుసుకుని ఈ అంశాన్ని తెలియజేశారు.

రాజస్థాన్ కాంగ్రెసుపార్టీ కూడా నిన్న రెవన్యూమంత్రి పటేల్ గారిని నాయకుడుగా ఎన్నుకుంటూ, ఇట్లాగే ముఖ్యమంత్రి వ్యాస్ గారిని ఉపఎన్నికకు నిలవమని కోరింది.

అస్సాం మంత్రివర్గ రాజీనామా

షిల్లాంగ్, ఫిబ్రవరి 23: అస్సాం ముఖ్యమంత్రి విష్ణురాం మేధి నేడు గవర్నరుకు తన మంత్రివర్గ రాజీనామాను సమర్పించారు. పాతిమంత్రులు 8 మందితోనూ, కొత్తవారు ఇద్దరితోనూ కొత్త మంత్రివర్గం సోమవారంనాడు పదవీ స్వీకార ప్రమాణం తీసుకుంటుంది.

అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ సందేశం

కాన్పూరులో ఉద్యోగుల 'ప్రభుత్వ భీమా' కార్యక్రమానికి ప్రధానమంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం

కాన్పూరు, ఫిబ్రవరి 24: కార్మికులకు ప్రభుత్వ భీమా విధానమును ఇండియా గవర్నమెంటు ప్రథమఘట్టంగా కాన్పూరులో మొట్టమొదట అమలు జరుపుచున్నది. నేడు యీ భీమా విధాన ఉపక్రమణ భారతప్రధాని పండిత జవహరిలాలు నెహ్రూగారిచే జరుగును.

ఈ సందర్భమున భారత ప్రభుత్వాధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాదుగారు యీ క్రిందిరీతిగా తమ శుభసందేశములను పంపించారు: ఈ భీమా విధానంవల్ల కార్మికులస్థితి బాగుపడగలదు. అంతేగాక వారు మనస్సు స్థిరంగా శ్రద్ధగా తమపనులుచేస్తారు. ఆయా వర్గాలవారు యీ భీమా విధానాన్ని చక్కగా అమలుపరచడానికితోడ్పడితే దేశంలో ప్రజాక్షేమోరాజ్యం ప్రతిష్ఠింపబడగలదు.

జనీవా నగరంలో ఉన్నటువంటి అంతర్జాతీయ కార్మికసంస్థ డైరెక్టరు జనరలు డేవిడ్ డాడ్జుగారు యీ విధంగా సందేశం పంపించారు: ఇది జయప్రదం కాగలదని ఆశిస్తున్నాను. ఈ విధానమును తయారుచేయడంలో అంతర్జాతీయ కార్మికసంస్థతోడ్పడింది. అంతర్జాతీయ కార్మిక సంస్థనుండి రఘువాధరావు, మరిన్ ప్రాట్ గార్లు కూడా అభినందన సందేశాలు జనీవా నుంచి పంపించారు.

పరిశ్రమాగారముల భూమందుల అ. భా. సంస్థకు ప్రెసిడెంటయిన శాంతిప్రసాదు జైనుగారు యీ భీమావిధానము కాన్పూరులోను, ఢిల్లీలోను ముందుగా అమలుజరుపబడి అటు పిమ్మట దేశమంతటను వర్తింపజేయబడగలదు. దాని ఫలితప్రయోజనాలు చూచుకుంటూ ముందంజ వేయగలమని సందేశము పంపెను.

అఖిల భారత పారిశ్రామిక సంఘం (బొంబాయి) ఈ భీమా విధానం జయప్రదంగా ప్రస్తుతం ఢిల్లీలోను కాన్పూరులోను అమలు జరుపబడుచున్నందు కనుక త్వరితంగా దీనిని ప్రస్తుతమున్న పరిస్థితి ఎట్లా సహించగలుతున్నారా అని నా కప్పుడు ఆశ్చర్యం వేసింది. పట్టణాల్లో సంగతి చదే. పల్లెటూరుల సంగతి గూడా ఇల్లాగేవుంది. రైతులు నివసించే చోట్లు గూడా ఇట్లాగే దుర్భరంగా వున్నాయి. "

కమ్యూనిస్టు చైనా పట్ల అమెరికా ప్రభుత్వవిధానం

బ్రిటన్ మాజీప్రధాని అట్లీ విమర్శ

లండన్, ఫిబ్రవరి 23: బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు అట్లీ ఈవేళ రేడియోలో ప్రసంగిస్తూ, చాంగ్ కై షేక్‌వంటి ప్రతీప నాయకులను బలపరుస్తున్నందుకు అమెరికాలోని కొందరు ప్రముఖులను తీవ్రంగా నిరసించాడు. మొన్న అమెరికా వెళ్ళినప్పుడు బ్రిటిషు ప్రధాని చర్చిల్ కూడా అమెరికన్ కాంగ్రెసులో ఈ ప్రముఖుల్ని బలపరుస్తూ మాట్లాడాడనీ, బ్రిటన్ విధానానికీ, విశ్వరాజ్యసమితి విధానానికీ ఉద్ధారణి పూర్తిగా విరుద్ధమైనదనీ ఆయన అన్నాడు.

రష్యా సామ్రాజ్యవాదం ప్రపంచ శాంతికి భంగకారి అనే విషయం ఎవ్వరూ కాదనరు. కాని ప్రస్తుతం దూరప్రాచ్యంలో యుద్ధపు ఊబిలో ఇరుక్కుపోవటం ముఖ్యంగా చైనా మీద దాడి చెయ్యటం అవివేకం అని మాత్రం నేనంటాను."

బొంబాయికి రాష్ట్రపతి ఆగమనం

బొంబాయి, ఫిబ్రవరి 24: ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. ఈయన రేపు రోజులపాటు ఇక్కడ ఉండి, మంగళవారం పూనాకి పోతారు.

ఎన్నికల్లో ప్రభుత్వోద్యోగుల వైఖరి

మహాకోసల కాంగ్రెసు నిశ్చయం

గ్వాలియర్, ఫిబ్రవరి 23: మహాకోసల్, (ఖుధ్రప్రదేశ్)లో ఎన్నికల సందర్భంలో ప్రభుత్వోద్యోగులు అవలంబించిన వైఖరి విషయమై విచారణ జరపాలని మహాకోసల్ కాంగ్రెస్ సంఘం నేడు నిశ్చయించింది. ముగ్గురు సభ్యుల కమిటీ నొకదానిని ఏర్పాటుచేసి ఆ కమిటీ ప్రభుత్వోద్యోగుల ప్రవర్తననూ, కాంగ్రెసులో ఏర్పడ్డ అవినీతినీ విచారించాలని ఆదేశించింది.

'ఆల్ హింద్'

మధ్యప్రాచ్య ప్రజల ఆశాచిహ్నం

బొంబాయి, ఫిబ్రవరి 24: బాగ్దాద్ నుంచి బెంఘాజీ (లిబియా) వరకూ గల మధ్యప్రాచ్యప్రజలందరికీ ఈవాడు ఎంతో ఆప్యాయమూ అయినమాట 'అల్ హింద్' (భారతదేశం) మధ్యప్రాచ్య ఉత్తరాఫ్రికాలలోనిజాతీయ ముస్లిం వర్గాలన్నీ తిమ ఉద్యమాల్లో భారతదేశం నైతిక సహాయం లభించాలని ఎదురుచూస్తున్నాయి.

ఈజిప్టు చరిత్రలో అత్యంత విశిష్ఠఘట్టమని చెప్పకోదగ్గ ఈ రోజుల్లో భారతదేశంపట్ల ఆ ప్రజల గౌరవాభిమానాలు ఎక్కువయినవని పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు. మాకొక గాంధీ లేకపోయినే అని ఈజిప్షియన్లు అనేకపార్లు కొచ్చుకున్నారట.

మొత్తం మధ్యప్రాచ్య దేశాలన్నిటిలోనూ భారతీయులకు విదేశీయులందరిలోనూ ప్రత్యేక గౌరవం ఇవ్వబడుతున్నది. సుడాన్, లిబియాలలో కూడా ఇండియాపట్ల అభిమానం విశేషంగా ఉన్నది. లిబియా రాజు సెనుస్సీ అంగరక్షకులు, భారతప్రభుత్వోద్యోగుని అంగరక్షకులకు ఉన్న దుస్తులవంటి దుస్తులను కోరుతున్నారు.

లిబియా పౌరులు ఇండియాసరుకులనే ఎక్కువ కోరుతున్నారని బెంఘాజీ యేమురు అన్నారు. భారతీయ ఉపాధ్యాయులపట్లనే వారెక్కువ ఆప్యాయతను ప్రదర్శిస్తున్నారు.

ట్యునీషియా ప్రజలు తిమస్వాతంత్ర్య పోరాటంలో ఇండియా పాల్గొనవలసిందని బహిరంగంగానే కోరి ఉన్నారు.

ప్రస్తుతం కైరోలో దేశాంతరవాసం అనుభవిస్తున్న ట్యునీషియన్ జాతీయవిప్లవ నాయకుడు అబ్దుల్ కరీం స్వాతంత్ర్యానికై పోరాడుతున్న జాతులకు ఇప్పుడు ఇండియాసహాయపడాలి" అని విజ్ఞప్తిచేశారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు

వాషింగ్టన్, ఫిబ్రవరి 23: ప్రధాని జోసెఫ్ స్టాలిన్ స్థానంలో సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపన సంఘాధ్యక్షుడుగా జనరల్ జి. ఎమ్. మాలెన్‌కోవ్ నియుక్తులైనట్లు ఇక్కడికిచేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

"దురాక్రమణదారులను సోవియట్ బలాలు ధ్వంసం చేయగలవు"

—సైన్యశాఖాధిపతి హెచ్చరిక

మాస్కో, ఫిబ్రవరి 23: ఆలం ఆయుధాలతో సహా అన్ని రకాల ఆధునిక ఆయుధాలూ ఇప్పుడు సోవియట్ సైన్యానికి ఉన్నవి. ఎవరు దురాక్రమణ చేసినా వాళ్లను సోవియట్ సైన్యం ధ్వంసం చేయగలదు" అని సోవియట్ సేనానులు నేడిక్కడ జరిగిన 'ఎర్రసైన్య' దినం సందర్భంలో ఉద్ఘాటించారు.

సైన్యశాఖాధిపతి జనరల్ సెర్గయ్ షెమెంకో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు.

"ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను పట్టి సోవియట్ యూనియన్ తన యుద్ధసన్నాహాలను నానాటికీ బలపరుచుకోవలసినఅవసరం ఉన్నది. అయితే సోవియట్ సైనిక శాస్త్రం ఆటంబాంబులతో ఒక్క దెబ్బలో ముంచివేయాలనే (ఎటామిక్ బ్లిట్స్‌క్రైగ్) బూటక సిద్ధాంతాలను విశ్వసించదు."

సోవియట్ సైన్య, నౌకాదళాల స్థాపన దినపు 34వ వార్షికోత్సవం నేడు జరిగింది.

ఆనందసుధ
ఆనందమును తులుగజేయును.
15 రోజులకు 8 బౌ॥ సీసా. 1 కి రు. 3/- మాత్రమే
శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్
రాజమండ్రి.
కండక్టరుగారికి 3
బలమునకు.
నం 10, కణజాతి మొదలు విత్తి, రాయ నేటి, సు 14
ఇ. జి. డి. ఇ. ఇ. ఇ. ఇ. ఇ.

ఇండోనీసియా మంత్రివర్గం రాజీనామా సమర్పణ

అమెరికా ఆర్థిక సహాయం అంగీకరించడంపై విభేదాలు

జకర్తా, ఫిబ్రవరి 23: డాక్టర్ మహమద్ సుకీమాన్ నాయకత్వం క్రింద ఉన్న మిశ్రమపక్ష మంత్రివర్గం ఈరోజున తమ రాజీనామా సమర్పించారు. ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాన్డో మంత్రివర్గానికి ముందు తెలియపరచకుండా అమెరికను పరస్పర భద్రతాచట్టం రీత్యా అమెరికా ఆర్థిక సహాయం అంగీకరించారు. ఆయన చర్యపట్ల నిరసనగా మంత్రివర్గం ఈరోజున ఇండోనీషియా అధ్యక్షునికి రాజీనామా సమర్పించారు.

నూతన ప్రభుత్వ స్థాపనకు సరి ఎవరినైనా ప్రధానిగా నియమించవలసిన సమస్యను అధ్యక్షుడు సోకార్నో ఎదుర్కొనవలసి వచ్చినది. డాక్టర్ సుకీమాన్ మంత్రివర్గం పదినెలల క్రిందట అధికారంలోనికి వచ్చినది.

అమెరికా ఆర్థికసహాయం అంగీకరిస్తూ డాక్టర్ సుబాన్డో ఇక్కడి అమెరికను రాయబారి మెర్లి కాత్రాన్‌తో లేఖలద్వారాఒప్పందంచేసుకున్నారు. దానిపై మంత్రివర్గంలోను, పార్లమెంటులోను, పత్రికలలోను తీవ్రమైన వాదోపవాదాలు జరిగినవి.

డాక్టర్ సుకీమాన్ మంత్రివర్గం రాజీనామానుఅంగీకరిస్తూ నూతన ప్రభుత్వం ఏర్పడేవరకు అధికారంలో ఉండమని అధ్యక్షుడు సోకార్నో వారిని కోరారు. డాక్టర్ సుకీమాన్ ఇండోనీసియాలోనల్లా పెద్దదైన మస్‌జూమీ పార్టీ అధ్యక్షుడు. రాజకీయపక్షాలలో రెండవదిగాఉన్న పి. ఎన్. ఐ. నాయకుడు సుపీర్డో సహకారంతో మసూజూమీపార్టీ ఏర్పరచిన మంత్రివర్గం క్రిందటివేడాది ఏప్రిల్‌లో అధికారంలోనికి వచ్చినది.

అమెరికా ఆర్థిక సహాయం అంగీకరించడంపై ఏర్పడిన విభేదాలు కారణంగా విదేశాంగమంత్రి సుబాన్డో క్రిందటి గురువారంనాడు తన పదవికి రాజీనామా సమర్పించారు. అమెరికా సహాయం విషయమై మంత్రివర్గం ఇంకా అధికారిత్యా ఒక నిర్ణయానికి రాలేదు. మరొక మిశ్రమపక్ష ప్రభుత

కావలెను

ఆంధ్రలో మంచి జీతంమీద ఇన్సెంటివ్ స్కీంక్రింద కావలెను. వివరములకు: సెంటినల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్. దేవిప్రసాద్ వీధి. మద్రాసు 1.

కావలెను

ఒక గొప్ప అఖిల భారత వ్యాపార సంస్థయొక్క మద్రాసు బ్రాంచికి, హైదరాబాదు సంస్థానము, డక్కన్, దక్షిణదేశములు, ఆంధ్ర, కర్నాటకులు, బెంగుళూరు- మైసూరు- కోయంబత్తూరు, సేలం, మధురై. తిరుచినాపల్లి, దక్షిణ ఇండియాలో శేల్సుమెన్ కావలెను. వారు ట్రాక్టర్లు, ట్రాక్టరుచే లాగబడు పరికరములు, డీజెల్ యింజన్లు, ఎలెక్ట్రికల్ మోటార్లు పెషీన్ పనిముట్లు కరాజ్ ఎక్విప్ మెంటు మొదలైన వాటి విషయమై తెలిసియుండవలెను. సేల్సుమెన్ స్వంతజిల్లాలో వారి హెడ్ క్వార్టర్సు పెట్టుకొని, జిల్లా అంతటను పర్యటన మొనర్చుచు మద్రాసులోని హెడ్ క్వార్టర్సుకు నెలకొకసారి రిపోర్టు పంపుచుండవలెను. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి. బాక్సునం. 5/843 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

ఏలూరు మ్యునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఏలూరు మ్యునిసిపాలిటీ కమిషనరు గారిచే, రు. 18,350/-లు ఖరీదుగల రోడ్డుపనులకుగాను నిర్ణయింపబడిన టెండరు ఫారములో సీలు వేసిన టెండర్లు ది 29-2-1952 సా. 4 గం. ల వరకు తీసికొనబడును. టెండరు ఫారములు టెండరు నోటీసులో తెల్పబడియున్నవాటి ఖరీదు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు, దరఖాస్తు చేసి, మ్యునిసిపల్ ఇంజనీరుగారివద్ద నుండి పొందవచ్చును.

యన్. సుబ్బారావు,
కమిషనరు.
మ్యునిసిపల్ ఆఫీసు, ఏలూరు, 18-2-52

ప్రకటన

ఏలూరు మ్యునిసిపాలిటీ

అందుమూలముగా తెలియ చేయునదేమనగా, 1952-53 సంవత్సరమునకు, కూలి మార్కెట్లు, కాయగూర స్టాండులు, బస్సుస్టాండు, జంతువధశాలలవద్ద ఫీజువసూలు చేసుకునే హక్కున్నూ, బస్సు స్టాండులోను, మరి యితర ప్రదేశములలోను సున్నముస్నిఫలు పెట్టేదుకొనుములు వాడుకునే హక్కున్నూ, టోలు గేటు పెడ్లు, లక్ష్మక్క చెర్వుగట్టు మెరక పొగలీజువాక్కున్నూ, చెర్వులలోని తామరాకులు, చెట్లపండ్లు, కాయలు కాయగూరలు పశువులపేడ తీసుకునే హక్కున్నూ, వగైరా 7-8-1952 తేదీ శుక్రవారము వుదయము 9 గంటలనుండి మున్సిపల్ ఆఫీసువద్ద కమిషనరుగారిచే, బహిరంగముగా వేలము వేయబడును.

6-8-52 వ తేదీ గల పశ్చిమగోదావరి జిల్లాగజిట్‌లో ప్రచురించిన, మరతులు వర్తించును. ఇతర వివరములకు అప్లికేషను పై ఆఫీసు మేనేజరుగారి ద్వారా తెలియవచును.

(సం) యన్. సుబ్బారావు,
కమిషనరు.
మ్యునిసిపల్ ఆఫీసు, ఏలూరు.
21-2-52.

టెండరు నోటీసు

పరుచూరు గ్రామ పంచాయితి
(గుంటూరు జిల్లా)

పరుచూరు గ్రామ (బాపట్ల తాలూకా) ఊర చెర్వు యీక్రింద వివరించిన ప్రకారము మట్టి పని వగైరాలకుగాను యీక్రింద సంతకము చేసినవారిచే సీలు వేయబడిన టెండర్లు 29-2-1952-వ తేది సాయంకాలము 4 గంటలువరకు పరుచూరు గ్రామ పంచాయితి ఆఫీసులో తీసుకొనబడును. సదరు దాఖలు కాబడిన టెండర్లను సదరు తేది సాయంకాలము 5 గంటలకు యీక్రింద సంతకముచేసిన వారిచే పంచాయితి ఆఫీసులో తెరవబడును. టెండరు షరతులను ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును. టెండరు డిపాజిటు యెస్టిమేటు మొత్తమునకు నూటికి అయిదు రూపాయిల చొప్పున ఆఫీసులో చెల్లించి రసీదును పొంది టెండరు అప్లికేషనుకు జతపరచవలయును. షరతులలో దాఖలు చేయని టెండర్లు అంగీకరించబడ నేరవు.

పని వివరము.

పరుచూరు గ్రామ ఊర చెర్వు వద్ద నెం. 438 రు, లో తు చేయు మట్టిపని. లేవులకు పైప్పు రివిట్ మెంటు పని (యెస్టిమేటు ప్రకారము).

ఎస్టిమేటు మొత్తము రు. 15,000/-
చెలించవలసిన టెండరు డిపాజిట్ మొత్తము } రు. 750/-

టి బ్రహ్మానందం,
19-2-52 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామపంచాయితీ ఆఫీసు, పరుచూరు

మద్రాసు గవర్నరుగా శ్రీప్రకాశ్ నియామకం

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: భావనగర్ మహారాజాగారి స్థానే, కేంద్ర మంత్రివర్గంలో ప్రస్తుతం సహజసంపదల శాఖ మంత్రిగా వుంటున్న శ్రీ ప్రకాశ్‌గారు మద్రాసు రాష్ట్రానికి గవర్నరుగా నియమించబడినట్లు రాష్ట్రపతి భవనంనుంచి ఈసాయంత్రం అధికారిత్యా ఒక ప్రకటన వెలువడింది. వ్యక్తిగతమైన కొన్ని కారణాలవల్ల భావనగర్ మహారాజాగారు క్రిందటి డిశంబరులోనే ఈ పదవినుంచి విరమించగోరారు. ఆయన తన రాజీనామాను అధ్యక్షుడు ఇప్పుడు ఆమోదించి శ్రీప్రకాశ్ గారిని ఆయన స్థానంలో నియమించారు. పై జెప్పిన అధికార ప్రకటన వెలువడడానికిముందు, రాష్ట్రపతి భవనంలో శ్రీ ప్రకాశ్ గారికి అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్‌కు కొంతసేపు ఇష్టాగోష్ఠి సమావేశం జరిగింది. ఇప్పటికే చాలారోజుల క్రిందటే, శ్రీప్రకాశ్ గారు మంత్రిత్వం చాలించుకోవాలని అనుకుంటున్నట్లు, ఆయన గవర్నరుగా నియమించబడబోతున్నట్లు వదంతులు పుట్టాయి.

ఈ మద్రాసు రాష్ట్ర గవర్నరు పదవిని ముందు బొంబాయి ప్రధాన మంత్రి బి. జి. ఖేర్‌గారికి ఇద్దామనుకున్నారు. కాని అనారోగ్యంగా వుంటున్న కారణంచేత ఆయన దానికి అంగీకరించలేదు. పత్రికా విలేఖరులు ఈ సాయంత్రం శ్రీ ప్రకాశ్‌గారిని చూడడానికి వెళ్ళేటప్పటికి, ఆయన తీనంలోటలో వార్తికి పుస్త ప్రదర్శనానికి సన్నాహాలు చేస్తూ, హడావిడిగా వున్నారు. అధ్యక్షుడు, ప్రధాన మంత్రి శ్రీ ప్రకాశ్ గారు ఈ పదవిని స్వీకరించితీరవలసిందేనని పట్టుపట్టారు.

తమమాటకు మారు చెప్పవద్దనీ చెప్పినా వినవనీ, వారు స్పష్టంచేశారు. గుణరహితమైన ఈ భాగ్యతను నమ్రభావంతో తాను స్వీకరిస్తున్నాని, చెబుతూ శ్రీ ప్రకాశ్ గారు ఇలా అన్నారు: మన స్వాతంత్ర్యాన్ని ఐకమత్యాన్ని పరిరక్షించుకోవటం, దానికి దోహదం చేయటం యెంతటి క్లిష్టమైన కార్యమో నేను ఎరుగనిదికాదు.

ఈ విషయంలో నా విధ్యుక్తాన్ని నిర్వర్తించడానికి శక్తివంచన లేకుండా కృషిచేయగలనని మాత్రం హామీ ఇస్తున్నాను. దేశంయొక్క రాజకీయ జీవితంలో నేమి ఆధ్యాత్మిక జీవితంలో నేమి మద్రాసు రాష్ట్రం అనేక శతాబ్దాలుగా ప్రముఖస్థానం వహిస్తూవుంది. భారతజాతినిఅంధకారంనుంచివెలార్చి స్వాతంత్ర్యాన్ని ఆత్మ గౌరవాన్ని దేశానికి సముకూర్చిపెట్టిన మహా పురుషులలో అనేకులు యీ మద్రాసు రాష్ట్రీయులే. ఇట్టి యీ రాష్ట్రానికి గవర్నరు కావటంకంటే ఘనతగౌరవం ఇంకొకటిలేదు. ఈ పదవికి నేను అర్హుణ్ణి కావలెనని మాత్రమే నా ప్రార్థన." ప్రజాసభకు యెన్నికయిలేకా గవర్నరుగా చెళ్ళిపోవటం తనకు ఏమీ భాగాలేదని ఆయనఅన్నారు. ఎన్నికలలో తనకుతోడ్పడిన మిత్రులందరికీ కృతజ్ఞత తెలుపుతూ శాసనసభలో నుండి ఏమిటేమిటో చెయ్యాలని తానుచాలా ప్లాన్లు వేసుకున్నానని, తాను ఎక్కడవున్నా తనసేవా సహాయాలు అందరికీ లభ్యంకాగలవనీ అన్నారు.

శ్రీ ప్రకాశ్ గారు కాశీలోని ఒక ధనికకుటుంబానికి చెందినవారు. ఈ కుటుంబంవారు వృత్తిరీత్యా భూస్వాములు, బాంకరు. శ్రీ ప్రకాశ్ గారికి ఇద్దరు కుమార్తు, ఇద్దరు కూతుళ్ళువున్నారు. పెద్దకొడుకు ఇంగ్లండులో వ్యాపార నిర్వహణలో శిక్షణ పొందుతున్నాడు; రెండవకొడుకు వైమానికుడు. ఆయనభార్య అనసూయాదేవి 1926 లో దివంగతురాలైనది. శ్రీ ప్రకాశ్ గారికి సుర్రపుస్వారీ అంటే చాలా సరదా. అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ గారు ఈయన స్వాధీకోసంటూ ప్రేమ్ దు న్నే తిమ అశ్వశాలనుంచి ఒకగుర్రాన్ని పంపుతూవుంటారు. శ్రీ ప్రకాశ్ గారు మార్చిలో అధికార స్వీకారం చేస్తారని తెలుస్తున్నది.

రాజమండ్రి, ఫిబ్రవరి 20: పీఠేశలింగం హైస్కూలు ఉపాధ్యాయ సంఘంవారు నిన్న జరిగిన తమ అత్యవసరసమావేశంలో ఈ 15-వ ఎం. పి. రామారావు ఆకస్మికంగా మరణించినందుకు తమని చారాన్ని వెల్లడిస్తూ వారి కుటుంబానికి తమ సానుభూతి తెలుపుతూ తీర్మానించారు. స్వ. వి

వ్యాపారస్థులకు మంచిడిస్కౌంటు
1. ఇంజక్షను విశిత్సు రు 3. 2. ప్రాక్టికలు అప్రనుపత్రి రు 3. 3 ఆపరేషను వైద్యము రు 3. డా. యం. లక్ష్మీదేవి, రేణిగుంట పోస్టు, చిత్తూరుజిల్లా.

పేపర్ కటింగ్ మెషిన్

జిపానీస్ తయారు పేపర్ కటింగ్ మెషిన్ సైజు 28" రు. 8,800/-. 30" సైజు రు. 4,100/- స్టాకు రెడీగా వున్నది. యు. పి. ఎస్. లిమిటెడ్, 42, బ్రాడ్వే, మద్రాసు-1

వర్మిట్లు లేకుండ పైకప్పు కడ్డీలు

వాడుకదార్లు వెంటనే (వాయండి. 5/8", 1/2", 3/8", 1/4 డియాం మీటర్లలో దొరకును పరిశ్రమలకు మాసీస్, రాయపురం, మద్రాసు

ఇటీవలి ఎన్నికల ఫలితాలపై సోషలిస్టుపార్టీ కార్యవర్గ విచారణ

కాంగ్రెస్ తరువాత తమపక్షమే ప్రజాభిమానాన్ని చూరగొన్నట్లు కార్యదర్శి ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 24: సోషలిస్టుపార్టీ కార్యవర్గం జనరలు ఎన్నికల ఫలితాలను పరిశీలించి మదరాసు, తిరువాన్కూర్ కొచ్చిక్ రాష్ట్రాలలో పార్టీ దృక్పథాన్ని నిర్ణయిస్తుందని తెలుస్తోంది. అదీగాక పార్టీ వ్యవహారాలను చర్చించి భవిష్యత్కార్యక్రమం కూడా నిర్ణయిస్తారనుకుంటున్నారు.

మూడు రోజులపాటు జరుగనున్న సోషలిస్టుపార్టీ కార్యవర్గ ప్రథమ సమావేశం నిన్న సాయంత్రం ప్రారంభమై అయిదుగంటలసేపు జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గంవారు ఏడు రాష్ట్రాలలోని జనరలు ఎన్నికల ఫలితాలుగూర్చిన సమగ్ర నివేదికలను విన్నారు.

మౌంట్‌రోడ్‌లోని హోటలు ఇండియాలో జరిగిన కార్యవర్గ సమావేశానికి డాక్టర్ రామమనోహర్ లోహియా అధ్యక్షత వహించారు. సమావేశానికి కార్యవర్గ సభ్యులు నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించబడినవారు సుమారు 32 దగ్గు హాజరైనారు. కార్యవర్గ సభ్యులు 25 మందిలో ఆచార్య నరేంద్రదేవ, మరో ఏడెనిమిదిమంది రాలేదు. హాజరైనవారిలో శ్రీ జైప్రకాశ్ నారాయణ్, అశోక్ మెహతా, పురుషోత్తందాస్ త్రికందాస్, ప్రతాప్‌షా, ప్రేమ్‌భాషిన్, కె. బి. మీనాక్ వున్నారు.

సమావేశానంతరం జాయంటు కార్యదర్శి శ్రీ ప్రేమభాషిన్ జనరల్ ఎన్నికల అనంతరం మొదటిదఫా జరుగుతున్న ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలలోని ప్రముఖులను ఆహ్వానించామని విలేఖరులకు తెలియజేశారు.

"కార్యవర్గం, జనరల్ ఎన్నికలు గూర్చి రాష్ట్రాలనుండి అందిన నివేదికలను సోషలిస్టుల ఓటమి, గెలుపులకు కారణాలను దానిమీద పార్టీ ఇతర పార్టీలు ప్రజలలో గలిగిన అభిప్రాయాలుగూర్చి పరిశీలించింది. నేటి సమావేశంలో పంజాబ్, బెంగాల్, బరిస్సా, హైదరాబాద్, అస్సాం, ఆంధ్ర, మలబార్ ప్రాంత నివేదికలను పరిశీలించారు. పరిశీలన భాగం ఇంకా పూర్తికాలేదు. నివేదికల పరిశీలన పూర్తిఅయిన తరువాత వానిమీద చర్చజరుగుతుంది." అని అన్నారు.

విన్నంతవరకు నివేదికలను బట్టి మీకు కలిగిన అభిప్రాయ మేమిటని అడ్డగా శ్రీ ప్రేమ భాషిన్ ఇల్లా అన్నారు.

"కొన్నిపార్టీలు కొందరు వ్యక్తులు ప్రచారం చేస్తున్నంతగా సోషలిస్టు పార్టీ పరాజయం పొందలేదు. ఓటింగ్ వివరాలనుబట్టి సోషలిస్టుపార్టీ దేశంలో రెండవదిగ తేలింది. ఇంతవరకు ప్రకటించబడిన ఫలితాలనుబట్టి సోషలిస్టు పార్టీకి ఒక కోటివరకు ఓట్లు వస్తే కమ్యూనిస్టుపార్టీకి వారు మద్దతు ఇచ్చిన వారికి కలిపి 60 లక్షలకంటె తక్కువ ఓట్లువచ్చాయి. అదీగాక సోషలిస్టు పార్టీ దేశవ్యాప్తమైంది. కమ్యూనిస్టు పార్టీ ప్రాంతీయంగా మాత్రమే వుంది. దాదాపు అన్ని శాసనసభల్లో మా సోషలిస్టుపార్టీ ప్రతినిధులున్నారు. పదకొండు రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీ ఉనికి వేలేదు. ఒక జనరల్ ఎన్నికనుబట్టి నిర్ణయానికి రావటానికి వీల్లేదు. మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలనుబట్టి సోషలిస్టు సిద్ధాంతానికి పరాజయం కలిగిందనిగాని, ప్రజలు సామ్యవాద సిద్ధాంతాన్ని అంగీకరించలేదనిగాని అనటానికి వీలేదు. మేము కొన్ని సిద్ధాంతాలుగూర్చి పోరాడుతున్నాం. దానిలో నిలబడ్డాం అని అనుకుంటున్నాం."

"ఎన్నికల్లో సోషలిస్టుపార్టీ నామరూపాలు లేకుండాపోయిందని కొందరు ప్రచారం చేస్తూవున్నారు. మా బలంతగ్గలేదు. పైగా ఎక్కువఅయింది. మాకు నిరాశ నిస్పృహలేదు. ఎన్నికల్లో నెగ్గేందుకు అబద్ధాలను సృష్టించవలసిన అవసరం మాకులేదు. కొళ్ళకింద గోతులుతీయటం మా పనికాదు. ఓటర్లకు మా కార్యక్రమాన్ని నచ్చచెప్పటం మా ముఖ్య కార్యక్రమం అని కూడా శ్రీ ప్రేమ్ భాషిన్ అన్నారు.

ఎన్నికల అనుభవాన్నిబట్టి పార్టీ కార్య విధానం ఏమైనా మారుతుందా అని ప్రశ్నించగా "వుంటుందని నేను అనుకోను" అంటూ ఆయన ఇంకా ఇల్లా చెప్పారు. "సోషలిస్టుపార్టీ నాలు శళ్ళనుండే పని చేస్తోంది. కమ్యూనిస్టుపార్టీ 26 ఏళ్లనుండే పనిచేస్తోంది. అయినా సోషలిస్టుపార్టీకి కోటిఓట్లు కమ్యూనిస్టులకు 60 లక్షలు వచ్చాయి. ఇదేమంత చిన్న విషయం కాదని అన్నారు.

కార్యవర్గం మరల నిన్నరాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు సమావేశమైంది. మహారాష్ట్రి గుజరాత్, బొంబాయి నగరం, మైసూర్ రాష్ట్రాల తాలూకు నివేదికలను పరిశీలించాం. ఆదివారంనాడు ఉత్తర ప్రదేశ్, తిరువాన్కూర్ కొచ్చిన్ మదరాసు నగరం, తెలిశ్ ప్రాంత నివేదికల పరిశీలన జరుగుతుంది అన్నారు

సోషలిస్టులకు కమ్యూనిస్టు విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 23: మదరాసు రాష్ట్రంలోను తిరువాన్కూర్ కొచ్చిన్‌లోను ఏర్పడిన డెమొక్రటిక్ ఫ్రంటులో సోషలిస్టుపార్టీవారు చేరవలెనని కమ్యూనిస్టుపార్టీ నాయకుడైన డాంగేగారు ఒక విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు ప్రతికూలపక్షంగా వ్యవహరించడం తమ సంకల్పం కాదని జయప్రకాశ్ నారాయణగారు యిటీవల ఒక ప్రకటన చేశారు. సోషలిస్టు పార్టీవారు స్పష్టంగా యునైటెడ్ డెమొక్రటిక్కు ఫ్రంటుతో కలుస్తామని స్పష్టంగా చెప్పక పోవటవల్ల తిరువాన్కూరు కొచ్చిన్‌లలో కాంగ్రెసుకు అధిక సంఖ్యాబలం లభించింది.

జయప్రకాశ్ సమాధానం

మదరాసు, ఫిబ్రవరి 24: "డాంగే నా ప్రకటనను తప్పుగ అర్థం చేసుకున్నారు. మాదిది ఇతివాదం కాదు. మావాదం దేనికీ కట్టుబడింది కాదు. మావాదం నిర్మాణాత్మకమైంది" అని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ అన్నారు.

శాసనసభల్లో కమ్యూనిస్టు వ్యతిరేక కూటనిర్మాణం తన ఉద్దేశ్యం కాదని శ్రీ నారాయణ్ చేసిన ప్రకటనను హర్షిస్తూ అంగీకృతకార్యక్రమం అనుసరించి పనిచేయుటకు ఐక్య ప్రజా సంఘటనలతో సహకరించ వలసిందిగ ఆహ్వానిస్తూ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎస్. ఎ. డాంగే తమిళనాడు కమ్యూనిస్టు పార్టీద్వారా పంపినలేఖకు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ పైసమాధానం ఇచ్చారు.

"మీ 23 తేదీ ఉత్తరం అందింది, కృతజ్ఞుడను. దయచేసి ఈక్రింది విషయాలనుడాంగేగారికి తెలియజేయండి. నా ప్రకటనను వారు తప్పుగ అర్థం చేసుకున్నారు. నా ఉద్దేశ్యం ఏమిటంటే మాది నా ఇతివాదం కాదు. మావాదం దేనికీ కట్టుబడి వుండలేదు. మావాదం నిర్మాణాత్మకము మాటి అయింది. అదిసోషలిజం, డెమొక్రసీ, ఆ నా ప్రకటనలో నే కమ్యూనిస్టు పార్టీ గురించి మా దృక్పథం వెల్లడించాను. అందులో మార్పు ఏమీలేదు" అనికూడా సమాధానంలో వ్రాశారు.

మదరాసు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తిగారు శ్రీ జైప్రకాశ్‌ను కలుసుకున్నారు. శ్రీనారాయణ్ విలేఖరులతో రామమూర్తి పాతస్నేహితుడు. ఆయనతో ఇష్టాగోష్ఠి తప్ప రాజకీయాలుఏమీ చర్చించలేదని అన్నారు. శ్రీ రామమూర్తిగారు శ్రీ జైప్రకాశ్‌ను మరల కలుసుకుంటారు.

కామన్‌వీల్ పార్టీ నాయకుడు శ్రీ మాణిక్యవేలు నాయకర్ ఇవ్వాళ మధ్యాహ్నం సోషలిస్టు నాయకులను కలుసుకుని రాష్ట్ర రాజకీయాలుగూర్చి చర్చించారు.

కాంగ్రెసుతో కలవటం అనేదిలేదు

"సోషలిస్టులు కాంగ్రెసులో కలవటం అనేదిసున్న" అని సోషలిస్టు నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ సోషలిస్టులు కాంగ్రెసులో చేరి డెమొక్రటిక్ సోషలిజం స్థాపనకు సహాయం చేయాలని శ్రీ హరిహరనాథశాస్త్రి చేసిన విజ్ఞప్తికి సమాధానంఇచ్చారు.

సోషలిస్టు కార్యవర్గ సమావేశాల నిమిత్తం శుక్రవారం సాయంత్రం ఇక్కడకువచ్చిన శ్రీ జైప్రకాశ్ నారాయణ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "కాంగ్రెసుకు సోషలిజం మీద విశ్వాసం లేకపోవడమే గాక వ్యతిరేకతిగూడా వుంది" అని అన్నారు.

మదరాసు, తిరువాన్కూర్ రాష్ట్రాలలో పార్టీబలాలుగూర్చి చెబుతూ ఈ విషయం, పార్టీభవిష్యత్కార్యక్రమం గూర్చి కార్యవర్గం చర్చించినిర్ణయిస్తుంది. కమ్యూనిస్టులతో సంబంధించి సంతవరకు పార్టీవిధానము సుస్పష్టమే. అందులో ఏమీ మార్పులేదు. "అబద్ధాలను సృష్టించటం మా నేవరకు కలిసి చర్చించుకొనే ప్రసక్తే రాదు" అని నారాయణ్ అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వ అనాలోచితదండనీతి వల్ల మదరాసు రాష్ట్రములో కమ్యూనిస్టులు ఎక్కువగా గెలిచారని నా అభిప్రాయం. కమ్యూనిజం యొక్క నిజతత్వాన్ని ప్రజలకు తెలియపర్చాలి. అని జైప్రకాశ్ అన్నారు.

మద్రాసులో పార్టీలబలం నిర్దుష్టంగా లేనందున మరల ఎన్నికలు జరుగుట మంచిదికాదా అనగా "వెంటనే కాదు" అని నారాయణ అన్నారు. ఇప్పుడు ఎన్నికలు పెట్టినా ఫలితం భిన్నంగా వుండదు. పైపెచ్చు, పార్టీలకు, ప్రజలకు శ్రమ అవుతుంది. ఫలితాలను బట్టి వెంట నే ఎన్నికలు జరుపవలసిన అవసరం కబురు అయితే మదరాసులో అన్నేళ్ళవరకు ఎన్నికల కోసం సేచివుండ నవసరంలేదు అంతకంటె త్వరగానే జరుగవచ్చని జయప్రకాశ్ అన్నారు. కమ్యూనిస్టు ఫ్రంట్ ఏర్పడటం మంచిదంటారా అనగా "లేదు. 'సోషలిస్టు డెమొక్రటిక్ ఫ్రంట్' ఏర్పడటం మంచిది. ఇవ్వాళ డెమొక్రటిక్ ఫ్రంట్‌లను స్థాపిస్తూ వున్నవారి అదను చిక్కినప్పుడు డెమొక్రసీని చితక కొట్టేదివారే" కమ్యూనిజము డెమొక్రసీ అనేమాటలు పరస్పర విరుద్ధములని అన్నారు.

సోషలిస్టు కార్యవర్గం

2 వ రోజు సమావేశం

మదరాసు, ఫిబ్రవరి 24: సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఇవ్వాళ ఉదయం 9 గంటలకు సమావేశమై మరల 2-30 గంటలకు సమావేశమవుటకు వాయిదాపడింది. ఉదయం సమావేశంలో పరిశీలన కాకుండా శేషించిన రాష్ట్రాల తాలూకు ఎన్నికల నివేదికలను పరిశీలించారు. సాయంత్రం తిరిగి 2-30 నుంచి 5 గంటల వరకు జరిగింది. రాత్రికికూడా సమావేశంజరుగుతుందని తెలుస్తున్నది.

ఇవ్వాళటి సమావేశానికి నిన్న రానటువంటి శ్రీ సురేష్ దేశాయి, ఎల్. జి. గోర్, శ్రీ పి. యం. కుంజురామ నంబియార్, పట్టాతానుపిళ్ళై హాజరయ్యారు.

శ్రీ పట్టాతానుపిళ్ళై తిరువాన్కూర్ కొచ్చిన్ రాజ్యంలో పార్టీ బలాలు సోషలిస్టుల ఎత్తుగడగూర్చి తెలియబర్చారు.

సోషలిస్టుపార్టీ సహాయకార్యదర్శి శ్రీ ప్రేంభాషిన్ విలేఖరులతో మాట్లాడుతూ తిరువాన్కూరు కొచ్చిన్ రాజ్యంలో సోషలిస్టుపార్టీ ఏ ఇతర పార్టీతో కప్పందానికి రాలేదని చెప్పారు.

సోషలిస్టుపార్టీ ప్రముఖనాయకుడు ఒకరు ఆంధ్ర పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ "మేము ప్రత్యేకంగా కాంగ్రెసుతోగాని, కమ్యూనిస్టులతోగాని సేస్తం చేయటం అనేదిలేదు. మాకు ప్రధానం మా కార్యక్రమం. మాపార్టి సిద్ధాంతాలు మదరాసు మంత్రివర్గ నిర్మాణ విషయంలో సోషలిస్టు పార్టీ ఎవరితోనూ ప్రత్యేకంగా స్నేహం చేయకుండా ఎవరు మంత్రివర్గం ఏర్పరచినా సోషలిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా ఎవరుశాసనాలు తీసుకొనివస్తే వారిని బలపరుస్తాం. అందువల్ల సోషలిస్టు పార్టీ సిద్ధాంతాల విషయంలో ఎవరితో రాజీచేసుకోదు. సోషలిస్టులు తమ కార్యక్రమమును సిద్ధాంతాలను అమలు జరుపుటకు ప్రయత్నం చేస్తారు అని అన్నారు.

కార్మికుల భీమా

(1 వ పేజీ తరువాయి)

నెహ్రూ ప్రారంభించిన కార్మిక భీమా విధానం ప్రస్తుతం కొన్నూరు, ఢిల్లీలో మాత్రం అమలు జరిగినా, మద్రాసు రాష్ట్రంలో మద్రాసు నగరంలో 1953 జులైలోను, కోయంబత్తూరులో 1953 అక్టోబరులోను అమలులోకి వస్తుంది. తిక్కి రాష్ట్రాలలో గూడా ఈ సంవత్సరంలోను, వచ్చే సంవత్సరంలోను అమలు జరుగుతూ 1954 వాటికి పూర్తిగా దేశమంతటా అమలులోకి వచ్చేస్తుంది.

ఇప్పుడు ఇది రెండునగరాల్లోనే అమలు జరిగినా, దేశం అంతటా అమలులో వున్నట్లే భావించి యజమానులు ఇప్పటినుంచి ఈ భీమానిమిత్తం కేటాయించవలసిన సొమ్మును ప్రత్యేకంగా పేర్కొనబడిన బ్యాంకులో డిపాజిట్టు చేయవలసిందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఢిల్లీ, కాన్పూరులలో పెట్టిన స్టేట్ ప్రాంతీయ భీమా కార్యాలయాలను ప్రభుత్వం వారు బొంబాయి, కలకత్తామద్రాసుల్లో నెలకొల్పుతారు.

ఈ భీమా మొత్తానికి యజమానులు జీతాలబిల్లులో 8 75% విరాళం క్రింద ఇవ్వవలసి వుంటుంది. ఇది ఈ విధానం అమలులోకిరాని ప్రాంతాల్లో విషయం. ఇది అమల్లోకివచ్చిన ప్రాంతాల్లో యజమానులు మొత్తం జీతాల బిల్లులో 1¼% ఈ మొత్తానికి జమకట్టవలసివుంటుంది. ఈవిధంగా ఈస్కీము పూర్తిగా అమలులోకి వచ్చేనాటికి ఈ భీమా కార్పొరేషను జను 11 కోట్ల రూపాయలు సమకూరి వుండగలదని అంచనా వేయబడుతున్నది. స్కీము పూర్తిగా అమలులోకి వచ్చినతర్వాత, ఈ విరాళం రేటును 5% పెంచుతారు.

ఈ కార్మికభీమా కార్పొరేషన్ గౌరవాధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఈ స్కీము ప్రారంభోత్సవ సందర్భంలో కాన్పూరులో మాట్లాడుతూ, ఇందువల్ల దేశప్రజ బాగా బాగుపడగల సావకాశం వున్నదని అన్నారు. భారతదేశ చరిత్రలో ఈ స్కీము అతిముఖ్యమైనదని అంటూ, ముందు ముందుగాని దీని వల్ల కలిగే లాభం కన్పించదని ఆమె అన్నారు.

ముఖ్యమంత్రివద్దకు విద్యార్థుల రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 22: 1950 మార్చిలో అరెస్టు అయిన విద్యార్థులు సి. శ్రీనివాసరావు, సి. కొంచనరావు ఎన్. లక్ష్మీపతిగార్లు ఎక్కడ వున్నదీ తెలియటంలేదనీ, వారిని విడుదలచేయమనీ కోరటానికిగాను ఆంధ్రరాష్ట్ర ఫెడరేషన్ తరఫున ఎన్. ఆర్. దాసరి జి. శ్రీనివాసులురెడ్డి, పి. హనుమంతరావుగార్లు ముఖ్యమంత్రివద్దకు రాయబారం వెళ్లారు.

కృష్ణా-గోదావరీ ప్రాజెక్టులను సమన్వయం చేయడం అవసరం

సాంకేతిక సంఘాధ్యక్షుడు ఖోస్లా అభిప్రాయం

మద్రాసు, ఫిబ్రవరి 24: "కృష్ణా, గోదావరీ లోయలలోని ప్రాజెక్టులన్నీ ఒక సమన్వయ చిత్రంగా మేము భావించు కుంటున్నాము. తక్షణము పూనుకోడానికి ఒక ప్రాజెక్టునూ, తర్వాత మిగతా ప్రాజెక్టుల నిర్మాణానికి మేము సిఫార్సు చేస్తాము. ఇంతవరకు మేము చూసిన దానిలో సిద్ధేశ్వరం అనకట్ట నిర్మాణస్థలం అనుకూలంగానే ఉంది. సాంకేతికంగా బాగానేవుంది. అయితే ఆర్థికంగా ప్రయోజన కరమైనదా? అది అన్నిటికన్న ఉత్తమమైనదా అనే ప్రశ్నకు సమాధానం అన్ని ప్రాజెక్టులు మేము పరిశీలిస్తేగాని చెప్పలేము. ఈపరిశీలన కంతకు రెండు మాసాలు అవసరం" అని కృష్ణా గోదావరీలో లోయప్రాజెక్టుల సాంకేతిక పరిశీలన సంఘ అధ్యక్షులు ఎ. ఎన్. ఖోస్లాగారు నిన్న ఉదయం ఆంధ్ర పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. కమిషను వారు నిన్న ఉదయం రాయలసీమ నుంచి వచ్చి 9 గంటలకు గూడూరు వెళ్లారు.

ఇవాళ ఖోస్లాగారు రిజర్వాయరు నిర్మాణ స్థలాన్ని చూచి ఈ రాత్రి బయలుదేరి రేపు విజయవాడ వెడుతున్నారు. అక్కడనుంచి పులిచింతల 26వ నంబరుకొండ ప్రాజెక్టు స్థలాలు చూస్తారు.

ఖోస్లాగారు ఇల్లాఅన్నారు: గోదావరి, కృష్ణానదులు సమృద్ధ జలాలు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అనంతమైన శక్తి గల్గి ఉన్నవి. మేము ఏ స్కీముకు సిఫార్సు చేసినా ముందు రాబోయే ప్రణాళికలకు అంతరాయం రాకుండా చూస్తాము. కృష్ణా గోదావరీ జలాల సమన్వయపరచి సద్వినియోగం చేసే చక్కని ప్రణాళిక సంరచించాలి."

"మేము కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు అంచెనాలు వాస్తవదృక్పథంతో చేసినదీ, లేనిదీ గమనించడానికి నిర్మాణదశలో ఉన్న తుంగభద్రప్రాజెక్టు ప్రాంతం చూసి వచ్చాము. ఏ పెద్ద ప్రాజెక్టుగానీ ఏడేళ్లలోపల అవడం అసంభవం.

అందువల్ల మూడు నాలేళ్లలోముగిసి సత్వర ఫలితాలను ఇచ్చే స్కీము ప్రణాళికలో చేర్చడానికి వీలు ఉన్నదా అని మేము పరిశీలిస్తాము కృష్ణా పెన్నారు ప్రథమఘట్టం మూడు నాలేళ్లలో ముగుస్తుందాఅంటే ఇప్పుడే నేను చెప్పలేను. దీన్ని ఇంకా సమగ్రంగా పరిశీలించాలి. ఏ పెద్ద ప్రాజెక్టు యొక్క ప్రథమ ఘట్టంగాని ముగిసే సప్

అప్పులు

అతి సులభమైన షరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును. మీకు కావలసినది తెలుపుతూ జాబులు యింగ్లీషులో వ్రాయండి. Noble Bros., Post Box No. 23, Baroda.

కావలెను

నాట్విచ్ యూనియన్ ఇన్సు రెన్సు సొసైటీలకు జీవితభీమా, జనరల్ భీమావ్యాపారము సేకరించుటకు ఏజంట్లు కావలెను. నెం. 25, ఎర్రబాలు చెట్టివీధి, జి.టి మద్రాసు 1 కి వ్రాయుడు.

మురళీ క్రాసు వర్క్సు నెం. 6. సీలు అప్పగా
12 12 12 12 1 1 1
మురళీ క్రాసు వర్క్సు,
పలమనేరు. (చిత్తూరు జిల్లా)

"బ్రాహ్మీ టేబ్లెట్సు"

పక్షి, మూగ, మద్దిమాట, హీనస్వరం, మూర్ఖ, గాస్ట్రిరియా, వెర్రి, నిద్రలేమి, వగైరా నరోగములుతగ్గి, జ్ఞానశక్తి, బుద్ధిబలమునొసగును విద్యార్థి, వర్తక, ఉద్యోగులకు అమితోపమానమైనది. 80 టేబ్లెట్సు పోస్టుఖర్చులునహా రు 5-0-0. లలితా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.

అమృత ప్రాస

సవామేహములు, మేహపొడులు, జలకీళ్లనొప్పులు నడుము నొప్పులు, కాళ్లచేతులు మంటలు, తిమ్మిరెలు మొదలగునవి హరించి రక్తమునుశుద్ధిచేసి వృద్ధిచేయును. డబ్బా రు 3/8/. పి. పి. రు. 0-14-0.
ఇండియన్ మెడిసిన్ హౌస్,
లక్ష్మీ టాకీస్ రోడ్డు, విజయవాడ - 2.

రెడి స్టాకునుండి దొరకును

7 10 & 21 హెచ్. పి.
హెచ్. టి. సి.
ఆయిల్ ఇంజనులు
8½ & 6 హెచ్. పి.
లిస్టర్
10 & 12 హెచ్. పి.
యూనిపోర్సు
అన్నివిధములైన ఆయిల్ ఇంజన్లకు విడిభాగాలు దొరకును.
ఏకో ఇంజనీరింగ్ కంపెనీ,
2 ఎర్రబాలు చెట్టి వీధి,
జి టి. మద్రాసు-1,
టెలిఫోన్ : 8979.

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

చెల్లింపబడిన మూలధనము: రు. 2 కోట్లు
నిలువనిధి : రు 60 లక్షలు.
*
జి. డి. బిర్లా
చైర్మన్
బి టి. ఠాకూర్
జనరల్ మానేజరు
*
ఇండియా పాకిస్తాన్, బర్మా, మలయాలలో అన్ని ముఖ్యనగరములలోబ్రాంచీలను ప్రపంచమంతటను ఏజన్సీ ఏర్పాట్లునుకలిగి ఈ బ్యాంకు భారతదేశములోను విదేశములలోను ఉత్తమమైన సేవచేయుటకు పూర్తి వసతులు కలిగియున్నది.
*
"శ్రీ అరవిందు విశ్వవిద్యాలయ కేంద్రవిధికి విరాళములు మా ఆఫీసు లన్నిటిలోను తీసికొనబడును.
హెడ్డాఫీసు : కలకత్తా
ASP UC. 2

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

బ్యాంకు బ్రాంచి ఒకటి
హైదరాబాద్ (దక్కన్) లో
27-2-52 బుధవారము తెరవబడును

అనంతపురం జిల్లాలో క్షామ ప్రాంతాలు

శిస్తు రిమిషన్‌కు ప్రభుత్వ వుత్తర్వు

మదరాసు, ఫిబ్రవరి 22: కొలమానం సరిగా లేనందున పంట నష్టమైన అనంతపురం జిల్లా ధర్మవరం మడకశిర హిందూపురం, తాలూకాలకు వరసంబోట్లపల్లి కోత్రియం గ్రామం మినహా కదిరి తాలూకా పేదబల్లి గ్రామంతప్ప పెనుకొండ తాలూకా, తాడిపత్రి తాలూకాలలో 48 గ్రామాలకు 1361 ఫసలీకి పల్లం, మెరకశిస్తు రిమిషన్‌ను ప్రభుత్వంవారు మంజూరు చేశారు.

రిమిషన్ ఈ క్రిందివిధంగా మంజూరుచేయబడింది:

పల్లంభూములు: (ఎ) పల్లంకు పంట నాల్గు అణాలు అంతకు తగ్గిన పూర్తి రిమిషన్ (బి) నాల్గు అణాలకు మించిన రిమిషన్ లేదు.

మెరక భూములు: (ఎ) ఆహార పంటలు: తృణధాన్యాలు; కాయధాన్యాలు; (1) నాల్గు అణాలు అంతకుతక్కువపంట అయిన పూర్తి రిమిషన్ (2) ఆహార ధాన్యాలు నాల్గు అణాలకు మించి 8 అణాలకు లోపు పంటకు సగం రిమిషన్ (బి) ఇతరపంటలు (తృణ, కాయ ధాన్యాలు కానివి) (1) నాల్గు అణాలపంటలలో పుకు పూర్తి రిమిషన్ (2) పంట నాల్గు అణాల అంతకు మించిన రిమిషన్ లేదు.

పల్లభూమిలో నీరులేక మెరక పంట వేసిననూ పల్లం, మెరక పంటల అంచనాల లేదానుబట్టి రిమిషన్ ఇస్తారు.

ఈను ప్రాంతాల్లోని జమీగ్రామాలకు గూడా భూమిశిస్తు రిమిషన్ వర్తిస్తుందని ప్రభుత్వంవారు వుత్తర్వు చేశారు. ఈను ప్రాంతాల్లో వ్యవసాయ ఋణవాయిదా వసూళ్లను 1952 ఫసలీకి వాయిదా వేయాలని కూడా ప్రభుత్వం వుత్తర్వు చేసింది.

రాయలసీమలో క్షామం

మంత్రులకు ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని నివేదిక

మదరాసు, ఫిబ్రవరి 24: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న ఉదయం ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారిని, రివిన్యూమంత్రి శ్రీ సీతారామరెడ్డిగారిని, ఆర్థికమంత్రి శ్రీ ఎ. బి. షెట్టిగారిని కలుసుకొని రాయలసీమ జిల్లాలోని క్షామపరిస్థితులు గూర్చి తెలియజేశారు.

శ్రీ రెడ్డిగారు రాయలసీమ జిల్లాలో పర్యటించి మొన్న నే తిరిగివచ్చారు.

ప్రజలలో భీతి కలిగించటంగాని, తమపేరు ప్రచారంలోకి రావటంగాని తమఉద్దేశ్యం కాదనియు క్షామనివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలుతీసుకుంటుందనే నమ్మకం తమకు గలిగిందని మంత్రులతో మాట్లాడిన తరువాత రెడ్డిగారు తెలియజేశారు.

కడపజిల్లాలో క్షామ నివారణకు కృషి

జిల్లాకలెక్టరు సమీక్ష

కడప, ఫిబ్రవరి 21 : "జిల్లాలో ప్రజలక్షామబాధను నివారించేందుకు సకాలంలో నే తీసుకోదగిన చర్యలన్నిటినీ తీసుకొన్నాం. ఇంకా అవసరమని తోస్తే యీకార్యక్రమాన్ని విస్తృతం చేస్తాం" అని జిల్లాకలెక్టరు సి. వివేకానందమూర్తిగారు నేడికడ్డ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

ప్రస్తుతానికి జిల్లాలోగల ఆహార ధాన్యాల నిలువలు సంతృప్తికరంగా నే వున్నాయనీ బహిరంగ మార్కెటులో రాగి, జొన్న, కొర్ర రూపాయకు 1½ పడి వియ్యింకి పడి చొప్పున దొరుకుతున్నాయనీ, పశుగ్రాసం కూడా దొరుకుతూనే వున్నాయని అన్నారు. ఇతర ప్రదేశాలనుంచి పశుగ్రాసం దిగుమతి చేయించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రాయలసీమజిల్లాలకు పశుగ్రాసం సరఫరా విషయం చూచేందుకు డిప్యూటీకలెక్టరు హోదాలో ఒక స్పెషల్ ఆఫీసరును ప్రభుత్వం నియమించింది. రిజర్వు అడవులలో పుచితంగా పశువులను మేపుకోవటానికి లోగడనే వుత్తర్వు చేసివున్నారు.

గోధుమ, ఎర్రజొన్నలవిషయంలో తామే సబ్సిడీలు యిచ్చే పథకమును గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, త్వరలో నే వీటిసెలలు తెగవచ్చునని, చెప్పారు.

ధాన్యంరూపంలో జీతభృతి ఋణాలు యీయటం సాధ్యపడదనీ యీ ఋణాలు యిచ్చే విషయంలో ప్రభుత్వం భారీగా నే వ్యవహరిస్తున్నదనీ, యింకా యీఋణాలు యిచ్చేందుకు అవసరమైతే అదనపు మొత్తాలను ప్రభుత్వం మంజూరు చేయగలదని చెప్పారు. ఈఋణాలు పంచే విషయం చూడటానికి ప్రత్యేకం సిబ్బంది నియామకం కూడా జరిగిందన్నారు.

పుల్లంపేట చేనేత కార్మికులు తమకుకూడా యీ ఋణాలు యప్పించమని పంపుకొన్న అభ్యర్థన విషయం కలెక్టరు దృష్టికి లేగా, భూములువున్న పేద రైతులకు, ఆ భూములు పండినప్పుడు మాత్రమే యీ ఋణాలు యీయటం జరుగుతుందికానీ రైతులు కాని వారికి యీయబోమని ఆయన సమాధానం యిచ్చారు. శిస్తు రెమిషన్ యీయటం యిదివరకే జరిగింది అనీ, సెస్సు వసూళ్లు తాత్కాలింగా నిలుపుదల చేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ అన్నారు. ప్రతి గ్రామంలోనూ ఒక చౌకవెల డిపో, ఒక గంజిపోసే కేంద్రమూ స్థాపించమంటూ తమను పలువురు అర్థిస్తున్నారనీ, యిట్టిది సాధ్యపడదనీ ఆయన అన్నారు. మొట్టమొదటి 28 మాత్రమే వున్న గంజి పంపిణీ కేంద్రాలు యిప్పుడు 199 వరకు పెరిగాయనీ, రెవెన్యూ బోర్డు సభ్యుడు ఎం. వి. సుబ్రహ్మణ్యంగారు 150 కేంద్రాలే స్థాపించవలసిందిగా సిఫార్సు చేసినప్పటికీ, తాము యింకా ఎక్కువ స్థాపించామనీ అన్నారు. 900 లక్షగ్రాములు వున్న జిల్లాలో 900 గంజి కేంద్రాలు స్థాపించటం అసాధ్యం అన్నారు.

ఈ జిల్లాను యింకా కరువు ప్రాంతంగా ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేదని అడిగితే, యిదివరకే "వర్షాలు కురవనందువల్ల ఈను పరిస్థితులు ఏర్పడ్డ ప్రాంతం"గా ప్రభుత్వం ప్రకటించి ఈను నివారణకు పిలైవన్ని విధాల ప్రయత్నిస్తున్నదనీ కరువు పనులు ప్రారంభించిందనీ యిప్పటికప్పుడే 10 వేల మందిదాకా స్త్రీ పురుషులకు పనులు కల్పించారనీ తెలిపారు. ఇప్పుడు మొగకూలీలకు రోజుకు రు. 1-4-0 ఆడ కూలీలకు రు. 0-14-0 చొప్పున యిస్తున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని ఈను ప్రాంతంగా ప్రకటిస్తే ఆ నిబంధనల ప్రకారం యీయదగ్గ కూలీలు యీ మాత్రం వుండకపోవచ్చు నన్నారు.

పాత కడపలో తరచు జరుగుతున్న అగ్ని ప్రమాదాల విషయం ప్రస్తావించగా అక్కడ కత్తిదారులు ముఖ్యంగా గడ్డివాములనే ఎక్కువగా పాటను పెట్టుకొంటున్నారనీ, యీ మాదిరి గుప్పంఘటనలు జరగకుండా చూడటానికి పోలీసు బందోబస్తు చేయబడిందనీ చెప్పారు. (స్వ. వి.)

ఆహార కర్మీల చట్టం సహకార సంఘాలకు వర్తించవలసిందే

ప్రజారోగ్యశాఖ డైరెక్టరు వివరణ

తిరుపతి, ఫిబ్రవరి 20: కో-ఆపరేటివ్ స్టోర్సులకు మద్రాసు ఆహార కర్మీల చట్టం వర్తించకుండా చేయటం కుదరదని ప్రజారోగ్యశాఖ డైరెక్టరు తిరుమల తిరుపతి దేవస్థానం కో-ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షుడైన దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు, ఆయన పెట్టుకొన్న మహజరుకు సమాధానం యిచ్చే సందర్భంలో తెలిగు పంపారు. కో-ఆపరేటివ్ స్టోర్సులకు మినహాయింపు యీయకపోవటానికి డైరెక్టరుగారు దిగువ కారణాలను పేర్కొన్నారు:

కో-ఆపరేటివ్ స్టోర్సులకు, అందునూ ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం కో-ఆపరేటివ్ స్టోర్సుకు ఆహార కర్మీల నేరంనుంచీ మినహాయింపు మంజూరు చేయటం తగదు. (లోగడ రెండు సందర్భాలలో తిరుమల తిరుపతి దేవస్థానం కో-ఆపరేటివ్ స్టోర్సు అధికారులపై ఆహారకర్మీ నేరాలకు చార్జి చేయటం జరిగింది.)

దేవస్థానం కో-ఆపరేటివ్ స్టోర్సు తాము 15 వేల మందికే కాక పట్టణంలోని జనానికి యాత్రికులకు కూడా సరకులు సరఫరా చేస్తున్నప్పుడు ప్రతి వస్తువూ నుంచిది ఆవునా కాదా అని పరిశీలించటం తమకు సాధ్యంకాదని నివేదించుకొనివున్నారు. ఈ మహజరులో స్టోర్సు అధ్యక్షుడు చేసిన వాదనలలో ఏటిక్కటి పరిశీలనకు నిలబడుని గవర్నమెంటు ఎనలిస్టు తన నివేదికలో పేర్కొన్నాడు. ఇంతేకాదు ప్రజలకు మేము సరుకు అమ్మవలసివున్నది కనుక కర్మీ విషయం పూచీపడలేమనటం కాదు; అంతేకాదు వస్తువులు అమ్మతున్నాడు కనుక నే స్టోర్సు అధికారులు వాటిలో కర్మీలేకుండా యింకా ఎక్కువ శ్రద్ధగా చూడాలి. తాము కొనబోయే వస్తువుల శాంపిల్స్ ముందుగా నే పరీక్ష చేయించవచ్చు. నెయ్యి, వెన్న మొదలైనవాటి విషయంలో పప్లయిదారులవద్దనుంచీ కర్మీ వుండెడనే పూచీ తీసుకొన్నామీదట నే వారితో కాంట్రాక్టు ఏర్పాటు చేసుకోవచ్చు. లోగడ రెండుసార్లు ఆహార కర్మీ నేరాలకు యీ స్టోర్సుపై చార్జీలు పెట్టినప్పుడు, తమ వాదాన్ని కొపాదుకోవటంకోసం వీరు పెట్టిన ఖర్చును, తాము కొనే వస్తువులలో కర్మీ లేకుండా చూసుకోవటానికి పెట్టి పద్దిని యోగం చేసుకోవచ్చును. ఈ స్టోర్సు అధికారులు గౌరవ పదవులలో మాత్రమే వుంటున్నారంటే, వారు ఆ పదవులకు అనుబంధించివున్న బాధ్యతను స్వీకరించక తప్పదు. ఆస్పత్రులలోవుండే గౌరవ శస్త్రచికిత్సకారులు, వైద్యులు, వేతనాలు పుచ్చుకొనే యితర వైద్యులతోపాటు బాధ్యతలు వహిస్తు నే వున్నారు." (స్వ. వి.)

సత్యాగ్రహం ఆరంభించటానికే రాష్ట్ర స్థాపక సంఘ నిర్ణయం

అర్థ, అంగబలాల సమీకరణకై యీ 27 న ఏలూరునుంచి 'యాత్ర' ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 28: ఆంధ్రరాష్ట్ర స్థాపనార్థం స్వామి సీతారాం యీ 27 నుంచీ సత్యాగ్రహం ప్రారంభిందన్నారు. ఈ నిర్ణయం నిన్న రాత్రి యిక్కడ సమావేశమైన ఆంధ్రరాష్ట్ర స్థాపక సంఘ సభ్యులు, రాష్ట్రస్థాపన సానుభూతిపరులు కలసి చేశారు. వీరిచర్చలు రహస్యంగా జరిగాయి. నిన్నటి సమావేశానికి ఆంధ్రదేశంలోని అన్నిప్రాంతాలనుంచి నూరుకుపైగా వచ్చిన ప్రముఖులపు స్వామి సీతారాం తాము, తమ అనుచరులు యిటీవల ఢిల్లీలో భారత అస్యతుడు డా॥ రాజేంద్రప్రసాదు, భారతి ప్రధాని నెహ్రూగార్లతో ఆంధ్రరాష్ట్ర సమస్యను గూర్చి జరిపిన చర్చలనైనం తెలియచేసినట్లు తెలుస్తున్నది.

సభాంతాన స్వామిజీ పత్రికలవారితో ప్రసంగిస్తూ సత్వర ఆంధ్రరాష్ట్ర స్థాపనకై త్వరలోనే సత్యాగ్రహం ఆరంభంకావాలని సభవారు నిర్ణయించారని, సత్యాగ్రహోద్యమం మొదట యీ 27 న ఏలూరు నుంచీ బయలుదేరే యాత్రతో ప్రారంభమౌతుందనీ చెప్పారు. పదివేలమంది సత్యాగ్రహులను సమీకరించటానికీ, రు. 1 లక్ష నిధిసేకరణ చేయటానికి స్వామిజీ తాము ఆంధ్రదేశం లోని వివిధ పట్టణాలు, పల్లెలమీదుగా యాత్ర సాగించగలమని తెలియచేశారు.

నిన్నరాత్రి జరిగిన పేరొక బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఆంధ్రరాష్ట్ర సమస్యను రాజకీయ దృక్పథంతో కానీ, కులపక్షపాతంతో కానీ, పీక్షించరాదని, యిది కేవలము ఆంధ్రుల సాంఘిక, సాంస్కృతిక, ఆర్థికాభ్యున్నతికోసం ఉత్పన్నమైన సమస్యగా నే అర్థం చేసుకోవాలని స్వామిజీ అన్నారు. ఆంధ్రులు తమకొక ప్రత్యేక రాష్ట్రం కావాలనటం న్యాయసహితమూ, రాజ్యాంగసమ్మతమూ, ఈ విషయాన్ని కేంద్ర రాష్ట్రశాసన సభలు గుర్తించివున్నందువల్ల త్రిమంత్రివర్గాలు యేర్పడేటంతవరకు ఈ సమస్య అపరిష్కృతంగా నే నిలచివుండవలసిన అవసరంలేదని కూడా స్వామిజీ అన్నారు. ముక్కోటి ఆంధ్రుల చిరకాలవాంఛితమైన ఆంధ్రరాష్ట్ర అవతరణంలో యిక యెంతమాత్రపు ఆలస్యమూ వుండరాదనీ, ఇంతటి ప్రగాఢవాంఛ నెరవేరాలంటే సహజంగా ఎంతటిమూల్యం చెల్లించవలసి వుంటుందో అంతటిమూల్యం చెల్లించటానికి ఆంధ్రులు యిక సంసిద్ధంకావాలనీ, ఆంధ్రులందరూ తమలో తమకు ఏదైనాఅభిప్రాయభేదాలు వుంటే, వాటినన్నిటినీ ఈతరుణంలో విస్మరించి శాంతియుతమైన అహింసా మార్గాలద్వారా ఆంధ్రరాష్ట్రం కావాలని ముక్తకంఠంతో కోరాలి అని స్వామిజీ హెచ్చరించారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఆంటూ ఏర్పడేటంతవరకు ప్రమాణస్వీకారం చేయబడ్డని ఆంధ్రప్రాంతం నుంచి కేంద్ర రాష్ట్రశాసనసభలకు ఎన్నికైన వారికి స్వామిజీ విజ్ఞప్తిచేశారు.

'యాత్ర' స్వరూపం

స్వామిజీ నేడుచేసిన పత్రికాప్రకటన లో 27-న ఏలూరునుంచీ ఆరంభం కాగల ఆ 'యాత్రా' స్వరూపమెట్టిదో వివరించారు.

దాదాపు ఒక నెలరోజుల క్రితం యిక్కడ స్థాపించి నడుపుతున్న సత్యాగ్రహ శిక్షణశిబిరం నేటినుంచీ మూసివేస్తున్నామనీ, యిందు శిక్షణ పొందినవారిలో కొందరు,మరి కొందరు ప్రముఖవ్యక్తులు తమతోపాటు యీ యాత్రిలో పాల్గొనగలరనీ స్వామిజీ వెల్లడించారు. ఈ యాత్ర సందర్భంలో తాము పోయిన ప్రతిచోటా ప్రభుత్వసంస్థలూ, ప్రభుత్వంతో సంబంధంకల వ్యవస్థలను సందర్శించి, తెలుగుద్వారా నే వుత్తరప్రత్యుత్తరాలు, కార్యకలాపాలు జరపటం ఆరంభించమనీ, రెచ్చగొట్టినప్పుడు తప్ప వీలైనంతవరకు పై అధికార వ్యవస్థలతో ఘేటీ పడవద్దనీ ఆయాశాఖల అధికారులను అర్థించబోతున్నామని స్వామిజీ అన్నారు. ఆహార ధాన్యాలమీదను, కట్టు బట్టలపైని వున్న కంట్రోళ్లను నిరసిస్తూ ప్రజలచేత తీర్మానాలు చేయిస్తామనీ, ఎక్కడికక్కడా ఈమనివారణ సంఘాలను స్థాపించి వారిద్వారా తిండిగింజలు, గడ్డి, నూలు విరాళాలుగా సేకరించి ఆంధ్రదేశంలోని ఈను పీడిత ప్రాంతాలకు పంపుతామనీ అన్నారు.

ఆంధ్రరాష్ట్ర విభజనలో జరుగుతున్న విలంబనంపట్ల తమ అసమ్మతి సూచకంగా కేంద్ర, రాష్ట్రశాసనసభా సమావేశాలను బహిష్కరించమని యిటీవల ఎన్నికైనవారిని అభ్యర్థిస్తామనికూడా స్వామిజీ యీ ప్రకటనలో పేర్కొన్నారు. (పి. టి. ఐ.)

ఆంధ్రమహాజనులకు రావి నారాయణరెడ్డిగారి ఉద్బోధ

హైదరాబాదు, ఫిబ్రవరి 26: హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణానికి సంఘటితి పడవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు నాయకుడు రావి నారాయణరెడ్డిగారు ఆంధ్రమహాజనులకు. ఒక విన్నపం తెలియచేశారు. అందు రాసు అత్యంగా అరవలసగర మేనని, అట్టి సందర్భంలో ఆంధ్రులు దానిపై హక్కు సాధింపబూనుకోవటం మూలాన ఆంధ్రులకూ, అరవలకూ మధ్య ఇదివరకే ఏర్పడియున్న రాష్ట్రీయురభిమానాలు మరింత వికటించి ఉద్వృతం కావటానికి అవకాశ మేర్పడగలదనీ, కాబట్టి దానిపై హక్కుకు గాను శ్రద్ధ పెట్టడం మానుకొని ఆశ్రద్ధను హైద్రాబాదుమీద కేంద్రీకరించమనీ రావి నారాయణ రెడ్డిగారు కోరారు.

కొత్త రఘురామయ్యగారి సూచనలు

తెనాలి, ఫిబ్రవరి 22: పార్లమెంటుసభ్యుడు కొత్త రఘురామయ్యగారు ఆంధ్రపత్రిక విలేఖరితో ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహోద్యమ ప్రయత్నాలను గూర్చి దిగువవిధంగా చెప్పారు:

"ఆంధ్రరాష్ట్రస్థాపనకు ముఖ్యంగా మదరాసు పట్టణమూ, బళ్ళారి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు పెద్ద సమస్యగా పరిణమించాయి. ఈ సందర్భంలో రాయలసీమ సోదరులకువున్న అనుమానాలు తీర్పటం మనధర్మం. కాబట్టి ఆంధ్రేతరులను ఒప్పించే విషయం ఆలావుంచి, ఆంధ్రులలోనైన భిన్నాభిప్రాయాలు లేకుండా చేసుకోవటం ప్రథమకర్తవ్యం. కేంద్రంలోనూ, రాష్ట్రంలోను క్రొత్త మంత్రివర్గాలు ఏర్పడటానికి యింకా వ్యవధివున్నది. ఈ లోగా స్వామి సీతారాం, తదితరప్రముఖులు ఆంధ్రులలో భిన్నాభిప్రాయాలు లేకుండా చేయటానికితగిన చర్యలు వెంటనే తీసుకోగలరని ఆశిస్తున్నాను."

ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల ఫెడరేషన్ విముఖత

రామచంద్రపురం, ఫిబ్రవరి 18: ఆంధ్రరాష్ట్ర షెడ్యూల్డు జాతుల ఫెడరేషన్ కార్యవర్గసభ్యులు నిన్న నిక్కడ ఆర్. ఏకాంబరంగారి అధ్యక్షతను సమావేశమైనారు. ఆంధ్రరాష్ట్ర సిద్ధికైనవిశ్రమపార్టీలతో సంప్రదించకుండా స్వామి సీతారాం సత్యాగ్రహోద్యమం తలపెట్టటం ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధమని వీరు భావించారు. ఈ ప్రయత్నంలో అన్ని రాజకీయపక్షాల మధ్య సద్భావం అవసరంకనుక అట్టి అవకాశాన్ని కలుగచేయడానికి తాము ప్రయత్నిస్తామన్నారు. నిమ్నజాతులు, నిమ్నజాతి క్రైస్తవులు, వెనుకబడిన జాతుల పురోభివృద్ధికి అనుసరించదగ్గ కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు ఎన్నికలలో గెలుపొందిన యీ జాతుల సమావేశం ఒకటి ముద్రాసులో జరపాలని నిశ్చయించి, సమావేశకర్తలుగా శ్రీమతి మీనాంబాళ్ శివరాజ్ ఈ వివాదపల్లి జి. అరుణకుమార్, రత్నింగార్లను ఎన్నుకొన్నారు.

'ఉద్యమానికి యిది సమయం కాదు'

స్వామీజీకి డా॥ వరదరాజులు నాయుడుగారి విజ్ఞప్తి

నేలం, ఫిబ్రవరి 20: స్వామి సీతారాం గారితో తమకు 30 ఏండ్లుగా వున్న పరిచయంవిషయం ప్రస్తావిస్తూ, యిటీవల స్వామిజీ త్వరితఆంధ్రరాష్ట్రస్థాపన జరిపించమంటూ నెహ్రూకు సమర్పించిన నివేదిక సందర్భ శుద్ధిలేనిదని డా. పి. వరదరాజులు నాయుడు ఎం. ఎల్. ఎ. గారుఅంటున్నారు. వారి ప్రకటనలో యింకా ఇలా వున్నది.

"కమ్యూనిస్టులు తెలంగాణా వైపు నుంచి ఆంధ్రదేశంలోకి చొచ్చుకొనివస్తున్నారు. మన ప్రాణాలు, మానాలు, సంస్కృతివిజ్ఞానం అన్నీ తుడిచిపెట్టుకొని పోయే ప్రమాదం వున్నది. అట్టిస్థితిలో ఆంధ్రరాష్ట్ర స్థాపనోద్యమాన్ని బలవత్తరంచేయడం తగదు. మనం ప్రజాస్వామ్యదేశంగా మనివుండాలంటే భాషా ప్రయుక్త రాష్ట్ర స్థాపనవాదాన్ని, కులాలవారీ అభివృద్ధిని గూర్చిన ఆందోళనలను కొంతకాలంవరకు వాయిదావేయాలి.

"తాత్కాలికపు ఏర్పాటు క్రింద మద్రాసులో ఒకసమావేశం జరిపి తద్వారా అలుసు పెరుగుసులేని ప్రభుత్వం ఒకటి స్థాపిద్దాం. అటు ఆంధ్రులకు యిటు తమిళులకు అంగీకారయోగ్యమైన పెద్దమనిషి నే ముఖ్యమంత్రిగా ఎన్నుకొని, ఒక ఆంధ్రుణ్ణి, ఒకతమిళుణ్ణి డిప్యూటీ చిఫ్‌మినిస్టర్‌గా చేద్దాం. అధికారము బాధ్యతగల ఇతర ఉద్యోగాల విషయంలో కూడా యిలాటిపద్ధతియే అవలంబించేటట్లు చేద్దాం. అభివృద్ధి ప్రణాళికలవిషయంలో కూడా ఈమాదిరి ఒక సూత్రాన్ని యేర్పరుద్దాం. ఈ సూచిరియేర్పాటు స్వామి సీతారాం, తదితరమంత్రులు ఒప్పుకొంటే, వేసీవిషయంలో జరుగవలసిన ప్రయత్నాలు చేయటానికి పూనుకొంటాను.

"రాష్ట్రం శాంతియుతమై, క్రమబద్ధమై వుండాలంటే కాంగ్రెసుపార్టీయే రాష్ట్ర పరిపాలనాధికారాన్ని స్వీకరించి, దక్షిణభారతంలోని దుష్టశక్తులను అణచివేయాలి. కాబట్టి స్వామి సీతారాంగారిని తమకార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేయమనీ, మనదేశాన్ని జాతీయాభిమానమనే పునాదిపై పునర్నిర్మించాలని ప్రయత్నిస్తున్న యితరమిత్రులతో సహకరించమనీ ప్రార్థిస్తున్నాను. మనం యీ తరుణంలో జాగ్రతగా నడుచుకోకపోతే దక్షిణ భారతానికి అనర్థంవాటిల్లకతప్పదు. దేశాభిమానం కలవారందరూ ప్రజలలో ఐక్యతను విచక్షణాజ్ఞానాన్ని పెంపొందించటం తమవిధిగా భావించాలి."

బందరులో సంచార గ్రంథాలయం

బందరు, ఫిబ్రవరి 18: స్థానిక ఫ్రెండ్స్ యూనియన్ వారి పుచిత గ్రంథాలయం, పతనమందిరాల అష్టమ వార్షికోత్సవం నిన్న బుట్టయ్య పేటలో జరిగింది. నానాజాతి సమితి యిలాకా న్యూయార్క్ లీగల్ ఆఫీసరు అయిన బందరు వాస్తవ్యుడు కూనపరెడ్డి కృష్ణారావుగారు సభకు అధ్యక్షతవహించారు. ఈ యూనియన్ వారు నిన్నటి నుంచి సంచారగ్రంథాలయాన్ని స్థాపించినందుకు వారిని అభినందిస్తూ ఆంధ్ర గ్రంథాలయసంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణంగారు ప్రసంగించారు. ఎ ఎస్. అవధానిగారు యిటీవలి ఎన్నికలను సమీక్షించి హిందూదేశప్రజలు, కమ్యూనిస్టులు కోరేది రష్యా ప్రజాస్వామ్యంకాదనీ, స్వామ్యవాదాన్నే అనుసరించే జాతీయ ప్రభుత్వమనీ, అన్నారు. జొన్నలగడ్డసత్యనారాయణమూర్తిగారు హిందూదేశ విజ్ఞానాన్ని సరించిప్రసంగించారు. దేశంలో ప్రతి యువతి, యువకుడూ చదువనూ, వ్రాయనూ నేర్చినప్పుడే వయోజన వోటింగ్ పద్ధతి సరియైన ఫలితాలను ఈయగలదని కూనపరెడ్డి కృష్ణారావుగారు హెచ్చరించారు. యూనియన్ వారు జరిపిన ఆటల పోటీలలో గెలుపొందినవారికి అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు. వార్ల వెంకటేశ్వరరావుగారు రచించిన "ఏకాభిప్రాయం" అనే నాటకాన్ని ప్రదర్శించారు. (స్వ. వి.)

ఆంధ్ర సర్కారు జిల్లాల దివ్యజ్ఞాన మహాసభ

బంబరు, ఫిబ్రవరి 18: ఆంధ్ర సర్కారుజిల్లాల దివ్యజ్ఞాన ఫెడరేషన్ వారి 33 వ వార్షిక మహాసభలు ఇక్కడ నిన్న మొన్న ఎన్. శ్రీరాంగారి అధ్యక్షతను జరిగింది. వివిధప్రాంతాల నుంచి నూరుమంది ప్రతినిధులు విచ్చారు. భారతసమాజ పూజతో మహాసభలు ప్రారంభమైనాయి. ఫెడరేషన్ కార్యదర్శి డా॥ సి. హనుమంతరావు (గుంటూరు) గారు నివేదిక సమర్పించారు. ప్రాచీన సత్యాలను తెలుసుకొని, వాటిని నేటిప్రపంచపరిణామాలకుఅన్వయించటంద్వారా ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేయగలమని శ్రీరాంగారు తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు. నిన్న "అడియారు దినం" జరిగింది. సాయంకాలం రాజమండ్రి మాజీపబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. రామారావుగారు పుపన్యసించారు. వ్యక్తిత్వంతోల్పోవని విధంగా ప్రపంచదేశాలన్నీ కలసి పనిచేయగలగాలనీ, ఈ ఆశయాన్ని వివరించటమే దివ్యజ్ఞానం యిచ్చే సందేశమనీ శ్రీరాంగారు తమ అంత్యోపన్యాసంలో అన్నారు. (స్వ. వి)

తెనాలిలో రోడ్ల మరమ్మతుకు రు. 16 వేలు మంజూరు

తెనాలి, ఫిబ్రవరి 19: ఈ పట్టణంలోని రోడ్లు ఘరమ్మతుగానున్నవి. 16 వేలు మంజూరుచేస్తూ కైర్మకొన్నపనేని వెంకట్రావుగారి అధ్యక్షతతో జరిగిన పురపాలక సంఘ అత్యావసర సమావేశంలో తీర్మానించబడింది.

వరుసగా మూడు కౌన్సిలుమీటింగ్‌లకు హాజరుకావందువల్ల సభ్యత్వం కోల్పోయిన కంచర్ల మంగపతిగారి సభ్యత్వాన్ని ఆయన కౌన్సిల్ కు పెట్టుకొన్న దరఖాస్తుమేరకు ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరించ తీర్మానించారు. ఇలాగే వరుసగా మూడు సమావేశాలకు హాజరుకావందువల్ల వున్నం అబ్రహాంగారి సభ్యత్వం రద్దు అయిందని కమిషనర్ ఆయనకు నోటీసు యిచ్చారు. కాని యీ మీటింగులు ఎక్కువలు తమకు సకాలంలో అందలేదని ఆ కారణంచే తమ సభ్యత్వం రద్దుకావటానికి వీలులేదనీ అబ్రహాంగారు తెలియచేశారు. ఈ విషయం నిర్ణయించవలసిందిగా జిల్లాజడ్జిని కోరుతూ కౌన్సిల్ మరొక తీర్మానం చేసింది. (స్వ. వి.)

'ఆహారాన్ని పెంచి, జనాభాను తగ్గించాలి'

బరంపురం, ఫిబ్రవరి 16: "ప్రపంచంలో పండే ఆహారాన్ని నూటికి 10 వంతులు పెంచాలంటే కృత్రిమ రసాయనికి సాధనాలకోసం రు. 2200 కోట్లు ఖర్చుపెట్టాలి. అదైనా ఫల

మదరాసు క్రైటాకీస్‌లో
నిముసనిముసానికీ, మీకు గగుర్పాటు కలిగించు
డాక్టర్ జెకిల్, స్వీట్ గేజ్ వటింపన
The Secret of a Treasure Island
కాలంబియా సీరియల్
ఇంగారంతోనం, ఎన్నో ప్రమాదాలకు లోనైన ఉద్రేక పూరితమగు కథ
రోజూ 3 ఆటలు.



మీరు
బ్రైట్‌తో
వస్తానాలుంటారు
Brite
పండ్లు కుంచె
మరియు
The Brite
జూనియర్
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
కాక్ అండ్ కో లిమిటెడ్.
బొంబాయి - కలకత్తా - మద్రాసు.
తయారు చేసినది:
బ్రైట్ బ్రష్‌లు, లిమిటెడ్,
తార్‌దేవ్, బొంబాయి 7.

ఇండియన్ బ్యాంక్
లిమిటెడ్
హెడ్డాఫీసు : మద్రాసు
లోకల్ ఆఫీసులు
ఎక్స్‌ప్లనేడ్, పాకార్ పేట, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పెరియమిట్టు, పరసువాక్కం, కాయపురం, తాంబరం(Sub-urban)
మద్రాసు రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయి లోను, బ్రాంచీలు,సబ్ ఆఫీసులుకలవు.

మూలధనము
చందావేసినది రు. 72,00,000
చెల్లించినది : రు 53,00,000
రిజర్వు ఫండ్ : రు. 62,00,000

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.
ఎస్ గోపాల అయ్యర్,
సెక్రటరీ.

7,10 & 21 H.P.
SOLE AGENTS:
HONESTY
TRADING CORPORATION
BEAUMON CHAMBERS,
MEDOWS ST.,BOMBAY I.
H.A.S.
మద్రాసుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఏకో ఇంజనీరింగ్ కంపెనీ,
2, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు 1
ఫోన్ : 8979.

క్రీడా రంగం

జాతీయ ఒలింపిక్ ఆటలు

మద్రాసు, ఫిబ్రవరి 23: నేటి భారతి ఒలింపిక్ ఆటలలో మద్రాసు ప్రతినిధులు కొన్ని ఘనమైన విజయాలు సాధించారు. లోగడ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ అయిన ఇవాళ్ జాకోబ్ 400 మీటర్ల పరుగులో గెలుపొందాడు. అంతేకాక 4 × 400 మీటర్ల రిలే పోటీలో మద్రాసు జట్టు గెలుపొందడానికి కూడా తోడ్పడ్డాడు. ఈ విజయాల దృష్ట్యా హెల్సింకీలో జరుగనున్న అంతర్జాతీయ ఒలింపిక్ పోటీలలో పాల్గొనే ఇండియా జట్టులో జాకోబ్‌కు స్థానం లభించవచ్చు.

50 కి లో మీటర్ల (31 మైళ్లు 120 గజాలు) నడక పోటీలో బెంగాల్ ప్రతినిధి డి. బోస్ గెలుపొందాడు. ఆసియా చాంపియన్ అయిన భక్తావర్ సింగు 20 మైళ్లు నడచిన తరువాత పరాలు పడేసిన కారణంచేత పోటీ నుండి ఉపసంహరించ వలసివచ్చినది. లేకపోతే ఈపోటీలో నిస్సంశయంగా భక్తావర్ సింగుకే విజయం లభించి ఉండేది.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ఆంధ్రుని గెలుపు

హెచ్. వెయిట్ తరగతి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ఆంధ్రదేశ ప్రతినిధి డి. రాజగోపాల్ గెలుపొందాడు. ఆయనమొత్తం 780పౌన్లు బరువుఎత్తాడు. వివరాలు ప్రెస్ - 250, స్నాచ్-240. క్లీన్ అండ్ జెర్క్ - 290 ఈతరగతిలో ఇరువురు మాత్రమే పోటీచేశారు. రెండవవాడు, ఆసియా ఆటలలో కూడా పోటీ చేసిన ఈశ్వరరావ్ క్లీన్ అండ్ జెర్క్‌లో 305 పౌన్ల బరువుఎత్తి, ఇండియాలో ఒక కొత్త రికార్డు స్థాపించాడు. వెయిట్ లిఫ్టింగులో 22 పాయింట్లు సంపాదించిన కారణంచేత ఈ ఏడాది బర్ద్వాన్ ఛాలెంజ్‌షీల్డ్ చెన్నరాష్ట్రానికి లభించినది.

నేటి ఫైనల్ పోటీల ఫలితాలు ఇవి: 50 కిలోమీటర్ల నడక-డి. బోస్ (బెంగాల్)-1. (6 గంటల 28 నిమిషాల 7.4 సెకండు) బి. దాస్ (బెంగాల్) -2. లాల్ సింగు (పెప్సూ)-3 రామస్వామి (మద్రాసు)-4.

110 మీటర్ల హర్డిల్సు-ఆజ్మేర్ సింగు (సర్వీసెస్)-1. హీరాలాల్ (సర్వీసెస్) 2. ఖూర్ (మద్రాసు)-3 టైమ్-15.8 సెకండ్సు.

ట్రోయింగ్ ది హామర్ — సి. హెచ్. ఎమ్. ముఖ్తాస్ సింగ్ (సర్వీసెస్)-1. (139 అడుగుల 1 అంగుళం) కిషన్‌సింగు (పెప్సూ)-2 సోమనాథ్ (పెప్సూ)-3.

100 మీటర్లు పరుగు—లేపిపింటో (బొంబాయి)-1. బి.జి. గేబిల్ (సర్వీసెస్)-2. బల్వంత్ సింగు (సర్వీసెస్) -3. టైమ్—11 సెకండ్సు.

10,000 మీటర్లు పరుగు--తెన్నా సింగు (సర్వీసెస్)-1. గురుబచన్‌సింగు (పెప్సూ)-2. రోషన్ సింగు (పెప్సూ) 3. టైమ్-33నిమిషాల 55 4/5 సెకండ్సు.

రనింగ్ బ్రాడ్ జంప్-ఇంద్రజిత్ సింగు (పెప్సూ)-1. (21 అడుగుల 11½ అంగుళాలు. పి. శంకర్లను (మద్రాసు)-2. ఫాదీలాల్ (సర్వీసెస్)-3.

400 మీటర్లు పరుగు-ఇవాన్ జాకోబ్ (మద్రాసు)-1. బల్వంత్ సింగు (పెప్సూ)-2: జగదేవ్‌సింగు (పెప్సూ) -3. టైమ్-49.8 సెకండ్సు.

1,500 మీటర్లు పరుగు—సాధూ సింగు (సర్వీసెస్)-1. జబ్బార్ సింగు (సర్వీసెస్)-2. పి. లంకా (బరిస్సా) -3. టైమ్-5 నిమిషాల 6.8 సెకండ్సు.

4 × 100 మీటర్స్ రిలే సర్వీసెస్ 1, బొంబాయి 2, మద్రాసు 3, టైమ్ 43 సెకండ్సు.

స్త్రీల పోటీలు : పుట్టింగ్ దిఫాట్ భాగీతోడానీ (బొంబాయి)-1, జాయ్ వార్డ్ (మైసూర్)-2, కెన్నీతోరంబర్ (బొంబాయి)-3. దూరం - 29 అడుగుల 10½ అంగుళాలు.

త్రోయింగ్ ది జావెలిన్ వెరోనికా గేమ్ (మైసూరు)-1, మేరీసిమోన్ (బొంబాయి)-2, కథర్ ప్రాచెగం (మద్రాసు)-3 దూరం - 74 అడుగుల 1¾ అంగుళాలు.

80 మీటర్లు హర్డిల్సు— నీలిమా బోస్ (బెంగాల్)-1. వయొలెట్ పీటర్సు (బొంబాయి)-2. మార్జోరీ టి. సువేర్సు (మైసూరు)-3. టైమ్స్-18.1 సెకండ్సు.

నేటి ఫైనల్సులో పాల్గొన్నవారిని ఒలంపిక్ సంప్రదాయాను సారంగా ముగ్గురు బాలికలు ఆలివ్ మాలలతో అలంకరించారు.

ఈతి ఛాంపియన్ షిప్పులో బెంగాల్ గెలుపొందినది. బెంగాలుకు 57 పాయింట్సు, బొంబాయికి 40 పాయింట్సు, మద్రాసుకు 8 పాయింట్సు వచ్చినవి.

"భారత్ శ్రీ"

క్రిందటి ఆసియా పోటీలలో "మిస్టర్ ఆసియా"గా ఎన్నికైన బెంగాల్ ప్రతినిధి పరియల్ కుమార్ రాయ్ గతరాత్రి "భారత్ శ్రీ"గా ఎన్నుకొనబడ్డారు. ఈ పోటీలో 26 మంది పాల్గొన్నారు.

నిన్నటి ఫైనల్స్ ఫలితాలు ఇవి:- మెన్-పుట్టింగ్ దిషాట్-ప్రథుమన్ సింగు (సర్వీసెస్)-1. (43 అడుగుల 10 అంగుళాలు). మవన్‌లాలు (పంజాబ్)-2. మహీంద్రసింగు (సర్వీసెస్)-3.

6,000 మీటర్లు పరుగు-లాక్స్ వాయ్ దాతారామ్ (సర్వీసెస్)-1. (15 నిమిషాల 46.8 సెకండ్సు) ఎమ్. జి. ఆర్కే (మధ్యభారత్)-2. లాక్స్ నాయక్ మునుస్వామి (సర్వీసెస్)-3. పుమన్-డిస్కస్ త్రోపౌండ్ పుట్ (బొంబాయి)-1. (86 అడుగుల 8 అంగుళాలు). భాగీతోడానీ (బొంబాయి) -2. జాయ్‌వార్డు (మైసూరు)-3. ఎస్. ఆర్. సరస్వతి-4.

రన్నింగ్ బ్రాడ్ జంప్-ఎ. కార్క్ (ఉత్తరప్రదేశ్)-1. జగోని కానేమ్ (మైసూరు)-2. క్రిస్టిని మెస్ ఇన్నిస్ మైసూరు-3. పి. వామూ (మధ్యప్రదేశ్)-4.

శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా

త్వరలోనే ఉపఎన్నికలు

హైదరాబాదు, ఫిబ్రవరి 23: శాసనసభకూ, ప్రజాసభకూ ఏకకాలాన ఎన్నికయిన డా॥ యస్. యం. జయసూర్య, రాచి నారాయణరెడ్డిగార్లు తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా పెట్టారు. ప్రజాసభ సభ్యత్వాలను మాత్రం నిలుపుకొన్నారు.

ఈ రెండు శాసనసభ స్థానాలకూ, పెండ్యాల రాఘవరావుగారు పదవి పెట్టిన రెండు శాసనసభ స్థానాలకూ కలిపి మొత్తం నాలుగింటికీ ఇప్పుడు ఉపఎన్నికలు జరుగవలసి ఉన్నాయి.

ఈ ఉపఎన్నికలకు తమ అభ్యర్థులను నిర్ణయించడానికై పీపీల్సు డెమోక్రటిక్ ఫ్రంటు కేంద్రసంఘంవారు 25-వ తేదీ నాడు సమావేశం కానున్నారు. వీటికి బహుశా సుప్రసిద్ధ యుద్ధిక్, గోవిందదాస్ ప్రొఫ్, రాజా బహదూర్ గౌడ్‌గార్లు నిలబడతారని వదంతిగా ఉన్నది.

భువనగిరికి కె. హెచ్. కృష్ణకుమారినీ, హన్మకొండకు కృష్ణకుమార్ మూసాగారినీ, వరదన్న పేటకు సుహేంద్రరావుగారినీ, హుజూర్ నగరుకు ప్రేమకుమార్ గారినీ నిర్ణయిస్తారని ఇంకొకవదంతి.

పోపలిస్టులు హనుమకొండ వరదన్న పేట నియోజకవర్గాలకు మాత్రమే తమ అభ్యర్థులను నిలపడలచుకొన్నారు.

హైదరాబాద్ షెడ్యూల్ జాతుల ఫెడరేషనుకూడ ఈ నాలుగింటికీ తమ అభ్యర్థులను నిలపడానికి నిశ్చయించింది.

ఎన్నికల తేదీలు వగైరా వివరాలను ప్రభుత్వంవారు త్వరలో నే ప్రకటిస్తారు.

అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా

మదరాసు, ఫిబ్రవరి 23 : కాకినాడ నియోజకవర్గంనుండి అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నికయిన శ్రీ కాసేటి మోహన్‌రావు (కమ్యూనిస్టు) అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. శ్రీ మోహనరావుగారు రాజమండ్రి నియోజకవర్గంనుండి ప్రజాప్రతినిధి సభకు సభ్యుడుగ కూడా ఎన్నిక అయ్యారు. పార్లమెంటు సభ్యుడుగ వుండుటకే వారు నిశ్చయించుకున్నారు.

గుంటూరు జిల్లా అధ్యక్షుని రాజీనామా

తెనాలి, ఫిబ్రవరి 23 : ఉత్సాహవంతులైన కొత్తవారికి కాంగ్రెసులో బాధ్యతాయుతమైన స్థానాలు లభింపజేసి, సంస్థను పునర్నిర్మించి, పునరుజ్జీవింపచేసేందుకు అవకాశం యిచ్చేవుద్దేశంతో గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఆలపాటి వెంకట్రామయ్యగారు తమ పదవికి రాజీనామా యిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి నేడొక లేఖ వ్రాసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. వెంకట్రామయ్యగారు యిటీవల జరిగిన ఎన్నికలలో యీ నియోజక వర్గంనుంచి మద్రాసు శాసనసభ్యుడుగా కాంగ్రెసు టిక్కెటుపై ఎన్నికైవున్నారనే విషయం పాఠకులకు విదితమే. (స్వ. వి.)

అవసరంగా రమ్మని తీర్థకుడిల్లీనుంచిపిలుపు

హైదరాబాదు, ఫిబ్రవరి 23: అత్యవసరంగా రమ్మని ఢిల్లీనుంచి పిలుపురాగా సంస్థాన కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థగారు రేపు అక్కడికి బయలు దేరి వెళ్లుతున్నారు.

మంత్రివర్గ నిర్మాణపు సంప్రతింపుల్లో పాల్గొనడానికే బహుశా యీ పిలుపు వచ్చి వుంటుందని అనుకొంటున్నారు.

వెళ్లోడీగారు కూడా బహుశా రేపు బయలు దేరవచ్చు.

స్వామీజీ పయనం

హైదరాబాదు, ఫిబ్రవరి 24 : స్వామీ రామానందతీర్థగారు ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీకి పయనమై వెళ్లారు.

వీరితోపాటు ఇవాళ వెళ్లదలచుకొనియుండిన వెల్లోడీగారు అస్వస్థతమూలాన తిరిగి తమ ప్రయాణం మానుకొన్నారు.

మాయబంగారం చూపి మోసం చేసినవారి అరెస్టు

ధూళిపూడి, ఫిబ్రవరి 18 : తెనాలి తాలూకా ఐతానగరప్పాడు గ్రామానికి చెందిన కొందరు చింతలపూడి గ్రామ సమీపంలో సవాసేరు తూకంగల మాయబంగారపు కణికలతో ప్రజలను మోసగించ యత్నిస్తుండగా గుగ్గిరాల పోలీసులు వారిని అరెస్టు చేశారు.

శాసనసభా కాంగ్రెసు పక్షనాయకుని ఎన్నిక

మార్చి నెలాఖరున జరిగేసూచన

మదరాసు, ఫిబ్రవరి 24 : శాసనకుని ఎన్నికనిమిత్తం కొత్తగ ఎన్నుకోబడిన కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం మార్చి నెలాఖరున జరుగగలదని తెలుస్తోంది.

నిన్న ఉదయం ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారి ఇంట్లో మంత్రులు, ఆంధ్ర, తమిళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చలలో నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, హెచ్. సీతారామరెడ్డి, ఎ. బి. షెట్టి, మూడు మంత్రులు శ్రీ భక్తవత్సలం, గోపాలరెడ్డి, కళా వెంకటరావుగార్లు పాల్గొన్నారు.

చర్చనీయాంశము రహస్యంగా వుంచబడింది. కాని కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నికగూర్చి చర్చించినట్లు తెలుస్తోంది.

కొత్తసభ్యుల సమావేశం మార్చి మూడోతేదీనుకు జరుగవచ్చని ప్రస్తుతపు అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ కుమారస్వామి రాజా సూచిస్తూ ఆ విషయమై ఇప్పుడు తొందర ఏమీ లేదన్నారు.

కవున్సిల్ ఎన్నికలు పూర్తికాకపోయినా సాధ్యమైనంత త్వరలో కొత్త సభ్యులను సమావేశపరచి నాయకుని ఎన్నిక జరిపించవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడు, పార్టీనాయకునికి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు వ్రాసినసంగతి పాఠకులకు విదితమే.

కొత్తగ ఎన్నుకోబడిన శాసన సభ్యులు

రాజీనామా ఇచ్చే పద్ధతి

మదరాసు, ఫిబ్రవరి 23 : కొత్తగ ఎన్నిక అయిన శాసన సభ్యులు రాజీనామా పత్రాలను పంపే విధానమును వివరిస్తూ ఇండియా ప్రభుత్వ లాసుంత్రాంగం ఈ క్రింది ప్రకటన చేసింది:

"ప్రజా ప్రతినిధి సభకుగాని అసెంబ్లీకిగాని, కవున్సిల్‌కుగాని ఎన్నుకోబడినవారు పార్లమెంట లేదా అసెంబ్లీ స్పీకరుకుగాని కవున్సిల్ ఛైర్మనుకుగాని రాజీనామాలేఖను పంపవచ్చును.

కవున్సిల్ బాలెటు పత్రాల ధృవీకరణ

మదరాసు, ఫిబ్రవరి 21 : మదరాసు లెజిస్లేటివ్ కవున్సిల్ పట్టభద్రులు ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికల సందర్భమున వోటర్ల దస్కతులను ధృవపర్చుటకు అర్హతగల వారి జాబితా ప్రచురించబడింది. అర్హులుగ ప్రకటించబడినవారు (1) దస్కతు, దస్కతు క్రింద పూర్తిపేరు పెద్ద అక్షరాల్లో వ్రాయవలెను (2) హోదా (3) వీలు అయితే అధికారముద్ర వేయాల ఎన్నికకమిషన్ నిర్ణయించిందని ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. పోస్టలు బాలెటు పత్రాలలోని సంతకాలను ధృవపర్చునప్పుడు ఈ సూచనలను పాటించవలసిందిగ కూడా ధృవపర్చతగినవారికి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

బియ్యం రేషన్ పెరిగే అవకాశం లేదు

మదరాసు, ఫిబ్రవరి 24 : ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆహారమంత్రుల సమావేశ నిర్ణయాలనుబట్టి ఈ రాష్ట్రంలో బియ్యం రేషనును పెంచే అవకాశం కనిపించుటలేదని ఆహార కార్యదర్శి అన్నారు.

ఆహార కార్యదర్శి శ్రీ ఆర్. యం సుందరం ఆహారమంత్రుల సమావేశానికి హాజరై నిన్న సాయంత్రం మదరాసుకు తిరిగి వచ్చారు.

ఆంధ్రప్రాంతాల్లో-యూనియన్ ఆహారమంత్రి పర్యటన

మదరాసు, ఫిబ్రవరి 24 : ఇండియా ప్రభుత్వ ఆహారమంత్రి శ్రీ కె. యం. మున్షీ మార్చి 4 నుండి గాక 8వ తేదీ నుండి రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతాల్లో పర్యటిస్తారు. రాష్ట్ర ప్రభుత్వమువారి కార్యక్రమ వివరాలను తెయారుచేస్తారు.

జర్నలిజం డిప్లమా పరీక్ష

మదరాసు, ఫిబ్రవరి 24: 1952 జనవరిలో జరిగిన జర్నలిజం డిప్లమా పరీక్షాఫలితాలు 25 తేదీన యీనివర్సిటీ వద్ద వెల్లడిస్తారు. పత్రికల్లో కూడా ఆరోజునే ప్రకటిస్తారు.

రికార్డు ఆఫీసులోని చిత్రవస్తువులు

మదరాసు, ఫిబ్రవరి 24 : మద్రాసు రికార్డు ఆఫీసులో ప్రస్తుతం ఉన్న ప్రదర్శన చిత్రవస్తువులను ప్రభుత్వ చిత్రవస్తు ప్రదర్శనాలయానికి మద్రాసు అప్పగించవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. ఇందుమూలంగా చిత్రవస్తు ప్రదర్శనాలయపు చారిత్రకభాగం ఇంకొక్కవ ఆకర్షణీయంగా ఉంటుంది.

ఈ చిత్రవస్తువుల్లో ముఖ్యమైనవి ఈ కింది శీర్షికలకింద పేర్కొనబడినవి.

అధికార పత్రములు, సంధి, ఒడంబడికలు, సైనికశాఖలకు చెందిన జెండాలు, దుస్తులు, దేశభాషల్లో రచింపబడిన పత్రాలు, వివిధపత్రాలు, పటాలు, ప్లానులు, ఫొటోలు, బొమ్మలు, ముద్రిలు మైనంవి, వివిధ వస్తువులు.

రాజమండ్రిలో వార్డుల పునర్విభజన

ఉపసంఘనివేదికపై పురపాలక సభ్యుల తర్జన భర్జనలు

రాజమండ్రి, ఫిబ్రవరి 20 : నిన్న సాయంత్రము చైర్మన్ డా॥ ఎ. బి. వాగేశ్వరరావుగారి అధ్యక్షతనను జరిగిన మునిసిపల్ కౌన్సిలు సమావేశములో వార్డుల పునర్విభజన విషయమై సబ్ కమిటీ రిపోర్టు చర్చకు వచ్చినప్పుడు, ఆ రిపోర్టును ఆమోదించవలసినదిగా లంకరాములుగారు ప్రతిపాదించారు. ఇప్పుడున్న 88 స్థానములకు బదులుగా 86 సీట్లు వుంటాయనీ, అందులో 9 సీట్లు ప్రత్యేక స్థానాలనీ, (1 ఆంగ్లో ఇండియన్, 8 హరిజన్ 5 స్త్రీలకు) కమిటీవారు సూచించారు. కమిటీ సూచనలు ఏ ప్రాతిపదికమీద చేసినదీ కమిటీ రిపోర్టులో లేదనీ, అట్టి వివరములను యిస్తూ రిపోర్టు కౌన్సిలర్లు అందరికీ అందచేసి మరొక సమావేశంలో ఈ విషయము నిర్ధారణ చేయుట మంచిదనీ సప్పా సూర్యనారాయణగారు ప్రతిపాదించగా కమ్యునిస్టు కౌన్సిలరు యేలూరి సూర్యారావుగారు బలపర్చారు. కొంత తర్జన భర్జన లయిన తర్వాత ఈ విషయము పైవారి కోరిక ప్రకారము వాయిదా వేయబడింది. మ్యూనిసిపల్ కౌన్సిలరు పదవికి ఎన్నిక జరుగగా వంకాయల సుబ్బారావుగారికి 8 ఓటులు నందంగని రాజాగారికి 10 వోట్లు వచ్చినందున గని రాజాగారు ఎన్నికయినట్లు ప్రకటించబడింది. మున్సిపల్ వకీలు ఎన్నిక వాయిదా పడింది. స్వ. వి.

కృషిక్‌లోక్ పార్టీవైఖరి

క్రొత్త రఘురామయ్యగారి విమర్శ

తెనాలి, ఫిబ్రవరి 20 : కాంగ్రెసులో చేరనంటూ కృషిక్‌లోక్ పార్టీ నాయకుడు ఎన్. జి. రంగాగారు నిన్న మద్రాసులో చేసిన ప్రతికా ప్రకటనపై విమర్శిస్తూ, యీ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎన్నికైన క్రొత్త రఘురామయ్యగారు, ఒక ప్రకటన చేశారు. రంగాగారు తాను కమ్యూనిస్టులతో పోరాడే ప్రజాస్వామ్య శక్తులతోనే సహకరిస్తానని అన్నందుకు యీయన తన హర్షాన్ని వెలిబుచ్చుతూ, కాంగ్రెసు మంత్రివర్గం స్థాపించరాదని యీ ఎన్నికలలో ప్రజలు తీర్పుయిచ్చారన్న అభిప్రాయంతో తాముఏకీభవించలేనున్నారు. కాంగ్రెసుకంటే కాంగ్రెసేతర పార్టీలను, ఒక్కొక్కటిగా తీసుకొంటే తక్కువ స్థానాలు వచ్చాయి. కాబట్టి ఆ పార్టీలకు పరిపాలనచేసే అధికారం ప్రజలు అసలే యివ్వలేదని తేలుతున్నది అని యీయన నిరూపించారు.

రంగాగారిప్రకటన ఆంధ్రదేశంలో, ముఖ్యంగా గుంటూరుజిల్లాలో ప్రతి ఒక్కరికీ విచారం కలిగించక పోదని అన్నారు. శాసనసభలో రంగా కాంగ్రెసుతో సహకరించి పార్టీ తన ప్రత్యేకతను నిలుపుకొన్నంత కాలం గ్రామాలలో ప్రజలలో పార్టీ విభేదాలు వుండటం తప్పదు. గాంధీగారి సిద్ధాంతాలను అనుసరించే పార్టీలలో విభేదాలు వచ్చినందువల్లనే యీ ఎన్నికలలో కమ్యూనిస్టులకు ఆ మాత్రపు విజయం వచ్చింది కానీ ప్రజలకు కమ్యూనిస్టుల హింసా విధానంపై అభిమానం ఏర్పడినందువల్ల కాదు. గాంధీ సిద్ధాంతాలను అనుసరించే పార్టీలలో చీలికలు యికముందుకూడా యిలాగేవుంటే కమ్యూనిస్టులకు అ ప్రత్యక్షంగా తామే సహాయంచేసినవారౌతారని యీయన హెచ్చరిస్తున్నారు. గాంధీజీ మూల సూత్రాలను ఒప్పుకొన్న యితర పార్టీలు, వ్యక్తుల సహకారం పొందిఅయినాసరే కాంగ్రెసు పరిపాలనాధికారం తన చేతిలోకి తెచ్చుకొని, పేద ప్రజానీకం అభివృద్ధిపొందేందుకు అనువుగా ఆర్థిక సంస్కరణలు, తదితర సంస్కరణలు వెంటనే అమలు జరుపాలని యీయన ఆకాంక్షిస్తున్నారు.

కదిరి యాత్రికులకు హెచ్చరిక

అనంతపురం, ఫిబ్రవరి 22 : కదిరిలో మార్చి 6 నుంచి 20 వరకు జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి రథోత్సవాలకు వచ్చే యాత్రికులు, ఆ ప్రాంతంలో ప్రస్తుతం కలరావ్యాధి వ్యాపించివున్నదని గుర్తించి, తాము ప్రయాణమయ్యేలోగా జుకు వారంముందుగానే ఇంజెక్షన్లు చేయించుకోవలసి వుంటుందనీ, అలా కలరాయింజెక్షను చేయించుకొన్నట్లుగా అధికారులవద్ద నుంచీ సమోదుపత్రం పొంది వెంటతీసుకురావలసి వుంటుందనీ అనంతపురంజిల్లా ఆరోగ్యశాఖాధికారి కెప్టెన్ జి. సి. సుదర్శనం నాయుడుగారు హెచ్చరిస్తున్నారు.

పొట్టకూటికై పొరుగూళ్లకు మహాప్రస్థానం

మధిర, ఫిబ్రవరి 22: పొట్టకూటికి ఉద్యోగాలు వెతుక్కుంటూ ఇరుగుపొరుగుళ్లలోఉన్న గుంటూరు జిల్లా, రాయలసీమప్రజలుతండోపతండాలుగా ఇక్కడికివచ్చి దూకుతున్నారు. ఈ క్రొత్త జనాభాతో, ఇదివరకే మహా విషయంగా ఉన్న ఆహార పరిస్థితి మరింత విషమించింది. ప్రజలకు పనులు చూపించడానికై సహాయ కార్యాలకు వెంటనే ఉపక్రమించవలసిందిగా మధిరవాసులు ప్రభుత్వానికి విన్నవించుకొన్నారు.

కడపలో 20 రోజులలో 15 అగ్నిప్రమాదాలు

మొత్తం రు. 76 వేల ఆస్తినష్టం

కడప, ఫిబ్రవరి 20 : కడప పట్టణపు కొట్టాయిక్కడ అగ్నిప్రమాదాలుతరచు జరుగుతున్నాయి. గడచిన మూడు వారాలలో మొత్తం 15 అగ్ని ప్రమాదాలు జరిగాయి. రు. 76000 ల ఆస్తి నష్టమైంది.

ఇక్కడకు రెండు మైళ్ల దూరంలో వున్న పాత కడప గ్రామంలో గడ్డివాములు తీసుల బెట్టుకోవటం మరీ బాధాకరం. 9 రోజుల వ్యవధిలో (యీ 9 నుంచి 17 లోగా) 40 గడ్డివాములు బూడిదఅయినాయి. మొత్తం రు. 15 వేలవరకు నష్టమైంది. ఆసలే పశుగ్రాసానికి కరవై పోయిన రోజులలో యిలా గడ్డివాములు తీసుల బడిపోవటం శోచనీయం.

అనకాపల్లిలో అగ్ని ప్రమాదం

అనకాపల్లి, ఫిబ్రవరి 21: లక్ష్మీదేవి పేటలో నిన్న సాయంత్రం 4 గంటలప్పుడు ప్రమాదవశాత్తు చెరుకు త్రొక్కుకు నిప్పు అంటుకొని 15 యిండ్లు కాలిపోయాయి. గ్రాంటు స్కూలు కూడా కాలిపోయింది. కాలిపోయిన యిండ్ల వాళ్లందరు నిరుపేదలు. తిరిగి పాకలు వేసుకొనేందుకు ప్రభుత్వం ధన సహాయంకోసం ఎదురు చూస్తున్నారు. (స్వ. వి.)

రాజమండ్రిలో అగ్నిప్రమాదం

రాజమండ్రి, ఫిబ్రవరి 20 : మొన్న మధ్యాహ్నము 2 గంటలప్పుడు ఆర్ట్సు కాలేజికి ఎదురుగవున్న హరిజనవాడ పూర్తిగ అగ్నిపాలయింది. మొత్తం 84 పూరిండ్లు, పాకలు ఆహుతిఅయినాయి. 400 మంది హరిజనులకు 200 మంది పిల్లలకు తలదాచుకొనేందుకు ఆశ్రయం లేకుండ పోయింది. (స్వ. వి.)

కొవ్వూరులో అగ్నిప్రమాదం

కొవ్వూరు, ఫిబ్రవరి 21: నేటి మధ్యాహ్నం 12 గంటలప్పుడు లేబరు కాలనీలో అగ్ని ప్రమాదం సంభవించి 8 పాకలు కాలిపోయాయి. ఈ పాకలలోనివారు ఆ సమయానికి 2 మైళ్ల దూరంలోవున్న పొగాకు కంపెనీలో పనులు చేసుకొంటున్నారు. ఇక్కడ యింటిలోని వస్తువులు అన్నీ బూడిద అయినాయి. పంచాయితీబోర్డు వుపాధ్యక్షుడు పోలీసుల వెంటనే ఆస్థలానికి వెళ్లి తనుసహాయం చేశారు. స్థానికోన్నతి పాఠశాల విద్యార్థులు మంటలను ఆర్పటంలో చాలా సహాయం చేశారు. టెలిగ్రాఫ్‌తీగె తెగిపోయింది. కరెన్సీ నోట్లతోకలిపి మొత్తం రు.5000 నష్టమైవుంటుంది. ఈ నెలలో యిక్కడ యిది రెండవ అగ్నిప్రమాదం. స్వ. వి.

ప్రొద్దుటూరు మిల్లులో దాచిన బియ్యం బస్తాల స్వాధీనం

కడప, ఫిబ్రవరి 20; దొంగవ్యాపార నిరోధక శాఖ యిన్‌స్పెక్టరు ఎస్. బి. కృష్ణమూర్తిగారు, ఎస్. ఎ. సత్తార్‌గారి సహాయంతో మొన్న ప్రొద్దుటూరులో ఒక మిల్లులోవున్న 18 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకొన్నారు. ఈ బియ్యాన్ని చీకటి బజారులో విక్రయించే ఉద్దేశ్యంతో దాచి వుంచినట్లు ఆరోపించబడింది. దర్యాప్తులు సాగుతున్నాయి. స్వ. వి.

అనకాపల్లిలో రు. 3 వేల దొంగసొత్తు స్వాధీనం

అనకాపల్లి, ఫిబ్రవరి 20 : కొన్నాళ్లుగా యీవూరిలో దొంగతనాలు జరుగుతున్నాయి. పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు కనకారావుగారు మొన్న అనుమానం తగిలిన యిండ్లను సోదాచేయగా దాదాపు రు 3 వేల కిమ్మతు గల వెండిబంగారు దొంగసొత్తు పట్టుబడ్డది. రాజమండ్రి వాస్తవ్యుడుగా చెప్పబడిన ఒకవ్యక్తి యీ దొంగతనాలు చేస్తున్నట్లు తెలిసి అతనిని, అతడు తెచ్చిన సొత్తును దాచిన యింటి యజమాని, అతని తల్లినీ, చెల్లెలినీ అరెస్టు చేశారు. (స్వ. వి.)

8½ పుట్ల దొంగరవాణా ధాన్యం స్వాధీనం

గూడూరు, ఫిబ్రవరి 22 : 108 పశువుల పైనవేసి దొంగచాటుగా రవాణా చేస్తున్న (దాదాపు) 8½ పుట్లధాన్యాన్ని (9750 సేర్లు) డిప్యూటి తహశీల్దారు వి. ఎల్. నరసింహంగారు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంలో మొత్తం 12 మంది అరెస్టుఅయినారు.

ఆంధ్రా పేపరుమిల్లు తాలూకు బొగ్గుదుర్వినియోగం: అరెస్టులు

రాజమండ్రి, ఫిబ్రవరి 18 : గవర్నమెంటు ఆంధ్ర పేపరుమిల్లు తాలూకు బొగ్గును మిలు చేరవేయవలసి వుండగా అందుకై వెళ్ళిన లారీ ఆబొగ్గునుతీసుకొనిపోయి, ఎవరో ఒకవ్యక్తి దానిని అంతా అమ్ముటం జరిగిందని మిల్లు మేనేజరు ఇచ్చిన రెండవ రిపోర్టు పోలీసుస్టేషనువారికి ఫిర్యాదు చేశారు. ఆ లారీ డ్రైవర్లలో ఒకడు అరెస్టు అయినాడు. రెండవవాడు పరారీలో వున్నాడు. పోలీసుల దర్యాప్తు తేలేవరకు డ్రైవర్లు యిద్దరినీ, కొందరు కూలీలను మేనేజరు తాత్కాలికంగా పనులలోనుండి తొలగించాయి. (స్వ. వి.)

డిప్యూటీ కలెక్టరు శ్రీ కె